ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 69 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 15 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :69 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 15 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఏపీలో త్వరలో డ్రోన్ ట్యాక్సీలు...

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నవ్యాంధ్రప్రదేశ్

- ఏపీలో కొత్త శకం... డ్రోన్, స్పేస్ సిటీలకు చంద్రబాబు, పీయూష్ గోయల్ శంకుస్థాపన
- ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నాం
- విశాఖలో సీఐఐ సదస్సు వేదికగా చారిత్రాత్మక ఘట్టం
- రాష్ట్రంలో డ్రోన్ సిటీ, ట్విన్ స్పేస్ సిటీలకు వర్చువల్ శంకుస్థాపన
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు
- చంద్రబాబు దార్శనికతను కొనియాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం
- ఈ ప్రాజెక్టులతో భారీగా పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు







పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏరోస్పేస్, అంతరిక్ష రంగా ల్లో చారిత్రాత్మక ముందడుగు వేసింది. దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు కానున్న 'డ్రోన్ సిటీ', 'ట్విన్ స్పేస్ సిటీస్' ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్య-పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఈ కార్యక్రమానికి వేదికైంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు టీజీ భారత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేవీస్ విజయానంద్, ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ సతీష్ రెడ్డి, ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, డ్రోన్, స్పేస్ సిటీలకు శంకుస్థాపన చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి అని అభివర్ణించారు. "సాంకేతికతలో 'ఫస్ట్ మూవర్స్ అడ్వాంటేజ్'ను అందిపుచ్చుకోవడంలో మేం ఎప్పుడూ ముందుంటాం. ఇప్పటికే క్వాంటం వ్యాలీని జనవరిలో ప్రారంభించబోతున్నాం, రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పుడు ఈ రెండు ప్రాజెక్టులతో మరో ముందడుగు వేశాం. త్వరలోనే రాష్ట్రంలో డ్రోన్ ట్యాక్సీలను అందుబాటులోకి తెస్తాం. ఇందుకు అవసరమైన డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తే, వీటిని మరింత వేగంగా, అద్భుతంగా తీర్చిదిద్దుతాం" అని చంద్రబాబు తెలిపారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను ప్రశంసించారు. "ఒకప్పుడు దేశంలో ఐటీకి గుర్తింపు లేని సమయంలోనే దాని భవిష్యత్‌ను ఊహించి, అవకాశాలను అందిపుచ్చుకున్న ఘనత చంద్రబాబుది. ఇప్పుడు డ్రోన్లు, స్పేస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ వంటి భవిష్యత్ రంగాల్లో కూడా ఆయన ముందున్నారు.

వివరాలు 2లో..



# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయభేరి

- బిహార్ ప్రజలు అన్ని రికార్డులు బద్దలుకొట్టారు
- బీహార్ ఎన్నికల ఫలితాలపై మోదీ, నితీశ్, జైశంకర్ ఏమన్నారంటే...!

- ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారన్న మోదీ
- వికసిత్ భారత్‌పై విశ్వాసం పెట్టుకున్నారన్న అమిత్ షా
- కూటమి ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ప్రజలు గెలిపించారన్న జైశంకర్

పెన్ పవర్ డెస్క్:బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తదితరులు 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. బీహార్‌లో సుపరిపాలన, అభివృద్ధి గెలిపించాయని అన్నారు. బీహార్ అభివృద్ధికి నూతన సంకల్పంతో పని చేసేందుకు ఈ చారిత్రక విజయం మరింత శక్తినిస్తుందని అన్నారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని మోదీ తన సందేశాన్ని పంచుకున్నారు. "సుపరిపాలన విజయం సాధించింది. అభివృద్ధి విజయం సాధించింది. ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం సాధించింది. సామాజిక న్యాయం విజయం సాధించింది" అని ఆయన పేర్కొన్నారు.

వివరాలు 2లో..

### బీహార్ లో కమలం హవా

92 బీజేపీ

81 జేడీయూ

- క్లీన్ స్వీప్ చేసిన ఎన్డీఏ కూటమి
- ఏకంగా 200 సీట్లకు పైగానే ఆధిక్యత
- మహాఘట్ బంధను షాక్
- 35 స్థానాల్లో మాత్రమే లీడ్
- తేజస్వీతో సహా టాప్ లీడర్ల వెనుకంజ
- నితీష్ కుమార్ మంత్రులు ముందంజలో
- ఏ దశలోనూ ఎన్డీఏకి పోటీ ఇవ్వని మహాఘట బంధన్
- సీమాంచల్లో జేడీయూకి షాక్
- అన్ని స్థానాల్లో ఎన్డీఏ కూటమిదే హవా

## 'యాక్షన్ టెసా'కు మంత్రి లోకేశ్ ఆఫర్... ఏపీలో తయారీ యూనిట్



వివరాలు 2లో..

- యాక్షన్ టెసా సీఈవో వివేక్ జైన్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- విశాఖలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్‌లో కీలక చర్చలు
- ఏపీలో తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానం
- సెకండరీ ఎండిఎఫ్ యూనిట్‌పై మంత్రి ప్రతిపాదన
- ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామన్న కంపెనీ సీఈవో
- దేశంలోనే ప్రముఖ ఇంజనీర్డ్ కలప తయారీ సంస్థ యాక్షన్ టెసా

## జానపద గాయకురాలి నుంచి ఎమ్మెల్యేగా..

### అతిచిన్న వయస్సులో అలీ నగర్ నుంచి గెలిచిన మైథిలీ ఠాకూర్



వివరాలు 2లో..

- సమీప ఆర్జేడీ అభ్యర్థి బినోద్ మిశ్రాపై 11 వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలుపు
- గెలుపు అలీ నగర్ ప్రజలదేనన్న మైథిలీ ఠాకూర్
- బీజేపీ పట్ల ప్రజలు విశ్వాసం ఉంచారన్న మైథిలీ ఠాకూర్

### బీహార్ ఫలితాలు నిజంగా ఆశ్చర్యపరిచాయి..

## అందుకే మేం ఓడిపోయాం

- బీహార్ ఎన్నికలు మొదటి నుంచి న్యాయంగా జరగలేదన్న రాహుల్ గాంధీ
- రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడుతున్నామన్న కాంగ్రెస్ నేత
- బీహార్‌లో 61 స్థానాల్లో పోటీ చేసి 6 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్



పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. బీహార్‌లో ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఎన్నికలు మొదటి నుంచి న్యాయంగా జరగలేదని ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే తమ పార్టీ ఓటమి పాలైందని తెలిపారు.రాజ్యాంగం,

వివరాలు 2లో..

## "టైగర్ అభీ జిందా హై"...

### తిరుగులేని విజయంతో విమర్శకుల నోళ్లు మూయించిన నితీశ్ కుమాం



- బీహార్ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ ఘన విజయం
- "టైగర్ అభి జిందా హై" నినాదాన్ని నిజం చేసిన ఫలితాల సరళి
- ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజల పట్టం
- విమర్శలను తిప్పికొట్టి తన రాజకీయ పట్టు నిలుపుకున్న నితీశ్
- 'జంగిల్ రాజ్' నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించిన నేతగా చెరగని ముద్ర

వివరాలు 2లో..

## పరకామణి కేసు ఫిర్యాదుదారు సతీశ్ కుమార్ ది హత్యే...

### డాక్టర్ల ప్రాథమిక నిర్ధారణ

- పోస్టుమార్టంలో వెలుగులోకి వచ్చిన కీలక నిజాలు
- తల వెనుక గొడ్డలితో నరికినట్లు గుర్తింపు
- శరీరంలో పలుచోట్ల విరిగిన ఎముకలు
- దర్యాప్తు కోసం 12 ప్రత్యేక పోలీసు బృందాల ఏర్పాటు
- తాడిపత్రి సమీపంలో రైలు పట్టాలపై లభ్యమైన మృతదేహం



వివరాలు 2లో..

# అభివృద్ధికి మార్గాలు ఇవే



పెన్ పవర్ డెస్క్:పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే రాష్ట్ర అభివృ ద్ధికి మూలస్తంభాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభ ప్లీనరీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే

వివరాలు 2లో..

- విశాఖపట్నంలో 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు
- అభివృద్ధికి పెట్టుబడులు, ఆవిష్కరణలే కీలకమన్న సీఎం చంద్రబాబు
- పరిశ్రమల ఏర్పాటుకు 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్
- ప్రకృతి వ్యవసాయం, ఆక్వా రంగాల్లో ఏపీకి అగ్రస్థానం
- గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన అరకు కాఫీ
- కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూలం అని వెల్లడి

## ఎడిటర్ వ్యూ

# పవన్ దూకుడు.. ఫలితం త్వరలోనే.. !

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పలు అంశాలపై నిశితంగా దృష్టి పెడుతున్నారు. తన శాఖలకు సంబంధించే కాకుండా.. తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ శాఖలకు సంబంధించి కూడా ఆయన పర్యవేక్షణ చేస్తున్నారు. ఆయా శాఖల్లో జరుగుతున్న పరిణామాలు.. వెలుగు చూస్తున్న అ క్రమాలపై పవన్ ఓ కన్నేస్తున్నారు. ఈ క్రమంలోనే బియ్యం అక్రమ రవాణా సహా.. అటవీ సంపద అక్ర మాలు.. పంచాయతీ నిధులు వంటివాటిపై దృష్టి పెట్టారు. గతంలో బియ్యం అక్రమ రవాణాపై పవన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ముఖ్యంగా కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం తరలి పోకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అదేసమయంలో రేషన్ మాఫియా పై ఉక్కుపాదం మోపుతున్నట్టు కూడా ప్రకటించారు. ఇక, ఇప్పుడు అటవీ సంపద, భూములు, ముఖ్యంగా ఎర్రచందనం వంటి వాటిని సీరియస్‌గా తీసుకున్నారు. అయితే.. ఇక్కడే పలు సందేహాలు తెరమీదికి వస్తున్నాయి. పవన్ ఇప్పటి వరకు ఆగ్రవేశాలు ప్రదర్శించినా.. వాటి లో రిజల్ట్ మాత్రం కనిపించలేదు. ఇదీ.. ఇప్పుడు జరుగుతున్న చర్చ. తాజాగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కార్నర్ చేస్తున్నారన్న వాదన వైసీపీ నుంచి వినిపిస్తున్న నేపథ్యంలో పవన్ ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు.. ఇచ్చిన ఆదేశాలతో ఏమేరకు సక్సెస్ అయ్యారన్నది ప్రశ్న. అయితే.. గతంలో సోషల్ మీడియాపై ఉక్కుపాదం మోపి.. పోసాని కృష్ణ మురళి సహా అనేక మందిని లైన్‌లోకి తీసుకువచ్చినట్టే.. ఇప్పుడు కూడా అదే తరహాలో అక్రమార్కు లకు చెక్ పెడతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. అదేవిధంగా రేషన్ అక్రమాలకు సంబంధించిమాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కూడా అప్పట్లో చ ర్యలు తీసుకున్నారు. దీంతో కృష్ణాజిల్లాలో అక్రమాలు దారిలో పడ్డాయి. ఇలానే ఇప్పుడు దృష్టి పెట్టిన సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇతర నేతల మాదిరిగా పవన్ తొందర పడే మనస్తత్వం లేదని. ముందుగా అధ్యయనం చేసి.. నెమ్మదిగా కార్యాచరణను ప్రారంభిస్తారని అంటున్నారు. చివరకు అక్రమార్కులకు చుక్కలు చూపించడం ఖాయమని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

### బీహార్ ఫలితాలు నిజంగా ఆశ్చర్యపరిచాయి..
## అందుకే మేం ఓడిపోయాం

- మొదటి పేజి తరువాయి
ప్రజాస్వామ్య పరిరక్షణకు తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ ఫలితాలను సమీక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటమని ఆయన వ్యాఖ్యానించారు. మహాఘట్‌బంధన్‌పై విశ్వాసం ఉంచి ఓటు వేసిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ కూటమి 200కు పైగా స్థానాలు గెలుచుకోగా, ఆర్జేడీ-కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ 34 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీకి ఇది రెండో అత్యంత దారుణ ఓటమి. 2010లో కాంగ్రెస్ పార్టీ 4 స్థానాలు మాత్రమే గెలుచుకుంది.

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయభేరి

- మొదటి పేజి తరువాయి
"రాబోయే కాలంలో బీహార్ అభివృద్ధి కోసం మరింత చురుకుగా పనిచేస్తాం. రాష్ట్ర మౌలిక సదుపాయాలకు, సంస్కృతికి కొత్త గుర్తింపును అందిస్తాం. ఇక్కడి యువ శక్తి, మహిళా శక్తికి ఉజ్వల భవిష్యత్తు కోసం తగిన అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇస్తున్నాను" అని మోదీ తెలిపారు. ఎన్డీయేకు ఈ చారిత్రక విజయాన్ని అందించిన బీహార్ ప్రజలకు ప్రధాని మోదీ ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజా తీర్పు, ప్రజలకు సేవ చేయడానికి, బీహార్ కోసం కొత్త సంకల్పంతో పనిచేయడానికి తమకు మరింత శక్తినిస్తుందని అన్నారు. ఈ విజయం వెనుక ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. "ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి, ఎన్డీయే కుటుంబ సహచరులైన చిరాగ్ పాశ్వాన్ జీ, జితన్ రామ్ మాంఝీ జీ, ఉపేంద్ర కుష్వాహా జీలకు ఈ అద్భుత విజయానికి నా హృదయపూర్వక అభినందనలు" అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రతిపక్షాలు ప్రచారం చేసిన ప్రతీ అబద్ధాన్ని గట్టిగా తిప్పికొడుతూ, తమ అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లిన ఎన్డీయే కార్యకర్తల అవిశ్రాంత శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని మోదీ అన్నారు. ప్రతి కార్యకర్తను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.
ఇక, వికసిత్ భారత్‌పై విశ్వాసం పెట్టుకున్న ప్రతి ఒక్కరి విజయమిదని అమిత్ షా పేర్కొన్నారు. జంగల్ రాజ్, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు ఏ వేషంలో వచ్చినా వారికి దోచుకునే అవకాశం లభించదని పేర్కొన్నారు.
బీహార్ ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయే కూటమికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. అపూర్వ విజయం సాధించిన నేపథ్యంలో ఆయన మోదీ, నితీశ్ తదితరులకు అభినందనలు తెలియజేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ సారథ్యంలోనే బీహార్‌లో సుపరిపాలన, అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. మోదీ, నితీశ్ ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ విధానాలపై ప్రజల నమ్మకానికి ఈ విజయం నిదర్శనమని జేపీ నడ్డా పేర్కొన్నారు. జంగల్ రాజ్, అవినీతిని రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. సుపరిపాలన, సుస్థిరత, అభివృద్ధికి ఓటు వేశారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారని బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ పేర్కొన్నారు. తమకు అపూర్వ విజయాన్ని అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో మద్దతుగా నిలిచిన ప్రధానమంత్రి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి మద్దతుతో బీహార్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

### 'యాక్షన్ టెసా'కు మంత్రి లోకేశ్ ఆఫర్...
# ఏపీలో తయారీ యూనిట్

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ప్రముఖ ఇంజనీర్డ్ కలప ప్యానెల్ తయారీ సంస్థ 'యాక్షన్ టెసా'ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆహ్వానించారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో మంత్రి నారా లోకేశ్, యాక్షన్ టెసా ఎండీ, సీఈవో వివేక్ జైన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో తయారీ యూనిట్ ఏర్పాటుకు గల అవకాశాలను లోకేశ్ వివరించారు. రాష్ట్రంలో సెకండరీ లేదా శాటిలైట్ ఎండీఎఫ్ (మీడియం డెన్సిటీ ఫైబర్‌బోర్డ్) తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ సూచించారు. "ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్‌లో ఉన్న మీ ప్రధాన తయారీ కేంద్రం 7.5 లక్షల క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో పనిచేస్తోంది. ఏపీలో మరో యూనిట్ ఏర్పాటు చేస్తే, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అదనపు తయారీకి మద్దతు లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.
మంత్రి లోకేశ్ ప్రతిపాదనపై వివేక్ జైన్ సానుకూలంగా స్పందించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తమ సంస్థ కార్యకలాపాలను వివరిస్తూ.. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థలో ప్రస్తుతం 2,846 మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. 2018లో ఏడో తరం కాంటిరోల్ టెక్నాలజీని, ఉత్పత్తి వైవిధ్యం కోసం డోమ్ టెక్నాలజీని ప్రవేశపెట్టినట్లు వివరించారు. 1970లలో ప్రారంభమైన యాక్షన్ టెసా సంస్థ ఇంజనీర్డ్ కలప ఉత్పత్తులతో పాటు పాదరక్షలు, ఎలక్ట్రానిక్స్, రియల్ ఎస్టేట్ వంటి పలు రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2025లో రూ.4,865 కోట్ల వార్షిక రెవిన్యూ సాధించిన ఈ సంస్థకు దేశవ్యాప్తంగా విస్తృతమైన నెట్‌వర్క్ ఉంది.

# ఏపీలో త్వరలో డ్రోన్ ట్యాక్సీలు...

- మొదటి పేజి తరువాయి
దేశంలోనే తొలిసారిగా డ్రోన్, స్పేస్ సిటీలను నెలకొల్పిన ఘనత ఆయనకే దక్కుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు కలిసికట్టుగా దేశం కోసం, రాష్ట్రం కోసం పనిచేస్తున్నారు" అని కొనియాడారు.

**డ్రోన్ సిటీ ప్రత్యేకతలు**

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల విస్తీర్ణంలో ఈ డ్రోన్ సిటీ నిర్మాణం కానుంది. అంతర్జాతీయ స్థాయిలో డ్రోన్ల డిజైన్, తయారీ, సేవలు, పరిశోధన-అభివృద్ధి (%=డిఞ%) కేంద్రంగా దీనిని తీర్చిదిద్దనున్నారు. ఇక్కడ అధునాతన తయారీ పార్కులు, టెస్టింగ్, సర్టిఫికేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తారు. 25,000 మందికి రిమోట్ పైలట్ శిక్షణ ఇస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 40,000కు పైగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 50 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం పరిశ్రమలకు 20% క్యాపిటల్ సబ్సిడీ, 100% ఎస్‌జీఎస్‌టీ రాయితీ వంటి ప్రోత్సాహకాలను అందిస్తోంది. ఈ సిటీలో పెట్టుబడులకు అల్గోబోటిక్స్, అకిన్ అనలిటిక్స్, సెన్సెల్మేజ్, ఏర్వేస్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

**ట్విన్ స్పేస్ సిటీస్ వివరాలు**

శ్రీ సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో దేశంలోనే తొలిసారిగా 'ట్విన్ స్పేస్ సిటీస్' ఏర్పాటు కానున్నాయి. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఉపగ్రహాల ప్రోటోటైప్ తయారీ, స్పేస్ టెక్ స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సెంటర్లు, ఉపగ్రహ విడిభాగాల తయారీ, లాంచ్ లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి అంశాలకు ఇక్కడ ప్రాధాన్యత ఇస్తారు. రాబోయే 10 ఏళ్లలో ఈ స్పేస్ సిటీ ద్వారా రూ.25,000 కోట్ల పెట్టుబడులు, 35,000కు పైగా ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. 'ఏపీ స్పేస్ పాలసీ 4.0'లో భాగంగా రూ.100 కోట్లతో ప్రత్యేక 'స్పేస్ టెక్ ఫండ్'ను కూడా ఏర్పాటు చేశారు. బ్లూ స్పేస్, ఎథర్నల్ ఎక్స్‌ప్లోరేషన్ గిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఈ రెండు ప్రాజెక్టులు 'స్వర్ణాంధ్ర 2047' విజన్ లక్ష్యాల సాధనలో కీలకం కానున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అభివృద్ధికి మార్గాలు ఇవే

- మొదటి పేజి తరువాయి
అభివృద్ధి సాధించగలమనే విషయాన్ని గుర్తించాలని సీఎం కోరారు. సింగపూర్ చాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చిందని తెలిపారు.

**ఏపీ ప్రకృతిసాగులో అగ్రస్థానం... పర్యాటక రంగంలో పెట్టుబడులకు అనుకూలం**

ఆర్గానిక్ ఉత్పత్తిగా అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగిందని, ఆక్వా ఉత్పత్తులు, ప్రకృతి వ్యవసాయంలోనూ ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. "ఖనిజాలు, రేర్ ఎర్త్ మినరల్స్ విషయంలో కొత్త టెక్నాలజీలతో పని చేసే సంస్థలతో భాగస్వాములయ్యేందుకు ఏపీ సిద్ధంగా ఉంది. ఏపీలోని సుదీర్ఘ తీరప్రాంతం, గండికోట, అరకు లాంటి ప్రకృతి అందాలు పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అనుకూలమైన ప్రదేశాలు. అలాగే కొత్తగా భారతీయ రుచులకు సంబంధించిన రంగాల్లోనూ విస్తృత అవకాశాలు వినియోగించుకోవచ్చు.
ఏపీలోని వివిధ ప్రాంతాల్లోని సంప్రదాయాలు, చేతివృత్తులను ప్రోత్సహించేందుకు ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. డేటా లేక్, రియల్ టైమ్ డేటా ద్వారా త్వరితగతిన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. సాంకేతికత సాయంతో అతి తక్కువ నష్టంతోనే ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొంటున్నాం. నూతన ఆవిష్కరణలు, యువతకు నైపుణ్యాల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**అందుబాటులో 50 వేల ఎకరాలు**

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు, ప్రాజెక్టుల ఏర్పాటు కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ అందుబాటులో ఉంచామని సీఎం చంద్రబాబు అన్నారు.
మానవాళి సంక్షేమం కోసం అంతా కలిసి పనిచేద్దామని దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులకు, పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ మళ్లీ విజయం సాధించిందని, ఎన్డీఏపై నమ్మకం ఉంచిన ప్రజలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సుకు ఆర్మేనియా, సింగపూర్, మారిషస్, నేపాల్, అంగోలా, వెనిజులా దేశాలకు చెందిన మంత్రులు యూఎన్ఓ ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

### పరకామణి కేసు ఫిర్యాదుదారు
## సతీశ్ కుమార్ ది హత్యే... డాక్టర్ల ప్రాథమిక నిర్ధారణ

తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కేసులో ఫిర్యాదుదారుడైన సతీశ్ కుమార్ మృతి కేసులో మిస్టరీ వీడింది. ఆయనది ప్రమాదవశాత్తు మరణం కాదని, పక్కా హత్యేనని వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు. సతీశ్ తల వెనుక భాగంలో గొడ్డలి వంటి పదునైన ఆయుధంతో నరికి చంపినట్లు పోస్టుమార్టంలో తేలింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.
అనంతపురం జిల్లా కలెక్టర్ ప్రత్యేక అనుమతితో అనంతపురం సర్వజన ఆసుపత్రిలో సతీశ్ కుమార్ మృతదేహానికి శుక్రవారం శవపరీక్ష నిర్వహించారు. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సీటీ స్కాన్ కూడా చేశారు. పోస్టుమార్టంలో సతీశ్ శరీరంలోని పలుచోట్ల ఎముకలు విరిగిపోయినట్లు, తీవ్ర గాయాలున్నట్లు వైద్యులు గుర్తించారు. తెల్లవారుజామున 2 నుంచి 4 గంటల మధ్య ఆయన మృతి చెంది ఉండవచ్చని అంచనా వేశారు. పరకామణి కేసు విచారణకు హాజరయ్యేందుకు సతీశ్ కుమార్
గురువారం రాత్రి గుంతకల్‌లో రైలు ఎక్కారు. అయితే, అనూహ్యంగా తాడిపత్రి సమీపంలోని రైలు పట్టాల పక్కన ఆయన శవమై కనిపించడం కలకలం రేపింది. విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ స్వయంగా దగ్గరుండి పోస్టుమార్టం ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కేసును ఛేదించేందుకు 12 ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. సతీశ్ కుమార్ ఫోన్ ను విజయవాడ ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపారు. గతంలో టీటీడీ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ గా పనిచేసిన సతీశ్ కుమార్ ప్రస్తుతం గుంతకల్లులో జీఆర్ పీ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్నారు.

# "టైగర్ అభీ జిందా హై"...

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ముందు పాట్నాలోని జనతాదళ్ (యునైటెడ్) కార్యాలయం వెలుపల వెలసిన ఓ భారీ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. "టైగర్ అభీ జిందా హై" (పులి ఇంకా బతికే ఉంది) అన్నదే దాని సారాంశం. శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రారంభమై, ఫలితాల సరళి వెలువడుతున్న కొద్దీ ఆ నినాదం కేవలం ప్రచారం కోసం కాదని, బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చెక్కుచెదరని శక్తికి నిదర్శనమని స్పష్టమవుతోంది. ఎన్నికల సంఘం వెల్లడిస్తున్న ట్రెండ్స్ ప్రకారం, ఎన్డీఏ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోతోంది. మొత్తం 243 స్థానాలున్న అసెంబ్లీలో, మ్యాజిక్ ఫిగర్ 122 కాగా, ఎన్డీఏ మధ్యాహ్నం 2:30 గంటల సమయానికే 200కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది. ఈ భారీ ఆధిక్యం కేవలం కూటమి లెక్కలనే కాకుండా, బీహార్‌లో ఎన్డీఏకు నితీశ్ కుమారే అసలైన గుర్తింపు అనే వాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది.

**'జంగిల్ రాజ్' నుంచి సుపరిపాలన వైపు..**

1951లో పాట్నా జిల్లాలోని భక్తియార్‌పూర్‌లో ఓ సాధారణ కుటుంబంలో నితీశ్ కుమార్ జన్మించారు. ఆయన తండ్రి కవిరాజ్ రామ్ లఖన్ సింగ్ ఆయుర్వేద వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు. బిహార్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ప్రస్తుతం ఎన్ఐటీ పాట్నా) నుంచి ఇంజినీరింగ్ పట్టా పొందిన ఆయన, జేపీ ఉద్యమం స్ఫూర్తితో సోషలిస్టు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రిగా పలు శాఖలు నిర్వహించి, చివరకు బిహార్ ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారు. నితీశ్ పాలన గురించి చెప్పాలంటే, 2005కు ముందు రాష్ట్రాన్ని పట్టిపీడించిన 'జంగిల్ రాజ్'ను ప్రస్తావించాల్సిందే. లాలూ ప్రసాద్ యాదవ్ పాలనలో (1990-2005) బీహార్ అరాచకానికి, కుల ఘర్షణలకు, రాజకీయ నేరాలకు కేంద్రంగా మారింది. "భూరాబల్ సాఫ్ కరో" (భూమిహార్, రాజ్‌పుత్, బ్రాహ్మణ, లాలా అనే నాలుగు అగ్ర కులాలను తుడిచిపెట్టండి) వంటి నినాదాలు ఆ కాలంలోనే పుట్టుకొచ్చాయి. అలాంటి భయానక వాతావరణం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, శాంతిభద్రతలను నెలకొల్పిన ఘనత నితీశ్‌కే దక్కుతుందని విశ్లేషకులు చెబుతారు.

**విమర్శలను తట్టుకుని..**

"శారీరకంగా అలసిపోయారు, మానసికంగా రిటైర్ అయ్యారు" అంటూ జన్ సూరజ్ పార్టీ నేత ప్రశాంత్ కిశోర్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వంటి వారు నితీశ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన బీజేపీకి కేవలం ఒక 'మాస్క్'గా మిగిలిపోయారని ఆరోపించారు. అయితే ఈ ఎన్నికల ఫలితాలు ఆ విమర్శలను పటాపంచలు చేశాయి. మహిళలు రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనడం (తొలి దశలో 69%, రెండో దశలో 74%), ఈబీసీ/మహాదళితుల వంటి బలమైన సామాజిక వర్గాలు ఆయన వెంటే నిలవడం నితీశ్ గెలుపులో కీలక పాత్ర పోషించాయి.
2016లో సంపూర్ణ మద్యపాన నిషేధం, మహిళా విద్యకు ప్రోత్సాహం, రహదారుల నిర్మాణం, గ్రామీణ సేవలు, సంక్షేమ పథకాలు వంటివి ఆయన పాలనకు బలాన్నిచ్చాయి. తన రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. బీజేపీతో పొత్తు, ఆ తర్వాత విడిపోవడం, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం రెండు సీట్లకే పరిమితమవడం వంటివి ఆయనకు ఎదురుదెబ్బలే. అయినా తన రాజకీయ చాతుర్యంతో మళ్లీ నిలదొక్కుకుని రికార్డు స్థాయిలో 9వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో జేడీ(యూ) కన్నా బీజేపీ ఎక్కువ స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇది కూటమిలో బీజేపీ 'పెద్దన్న' పాత్ర పోషిస్తోందనడానికి సంకేతం. అయినప్పటికీ, బిహార్‌లో ఎన్డీఏ విజయానికి నితీశ్ కుమారే చోదకశక్తి అని, ఆ కూటమికి ఆయనే మస్కట్ అని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

### జానపద గాయకురాలి నుంచి ఎమ్మెల్యేగా..
## అతిచిన్న వయస్సులో అలీ నగర్ నుంచి గెలిచిన మైథిలీ ఠాకూర్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అలీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రముఖ జానపద గాయని మైథిలీ ఠాకూర్ (25) విజయం సాధించారు. అతి చిన్న వయస్సులో ఆమె బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన రికార్డు సృష్టించారు. అలీనగర్ నుంచి ఆమె తన సమీప ఆర్జేడీ అభ్యర్థి బినోద్ మిశ్రాపై 11,730 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. తన గెలుపుపై మైథిలీ ఠాకూర్ స్పందిస్తూ, తనకు మాటలు రావడం లేదని అన్నారు. ఈ విజయం ప్రజలదేనని ఆమె పేర్కొన్నారు. అలీనగర్ నియోజకవర్గ ప్రజలు గెలిచినట్లుగా భావిస్తున్నానని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. బీజేపీ పట్ల ప్రజలు నమ్మకం ఉంచారని ఆమె తెలిపారు. మైథిలీ ఠాకూర్‌తో పాటు పాతికేళ్ల వయస్సులో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో సోను కుమార్ (గోహ్), నవీన్ కుమార్ (భట్నాహ), కుందన్ కుమార్ (షేక్‌పురా), శంబూబాబు (సుపాల్), రాజ్ కుమార్ సాదా (సిమ్రీ భక్తియార్‌పూర్) ఉన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 25 నుంచి 30 ఏళ్లు కలిగిన ఎమ్మెల్యేలు నలుగురు, 31-40 ఏళ్లు కలిగిన వారు 32 మంది, 41-50 ఏళ్ల వారు 83 మంది, 51-60 ఏళ్లు కలిగినవారు 65 మంది, 61-70 ఏళ్ల వారు 47 మంది, 71-80 ఏళ్లు కలిగిన వారు 10 మంది ఉన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల సగటు వయస్సు 51 సంవత్సరాలుగా ఉంది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# విశాఖకు వరల్డ్‌క్లాస్ లులూ మాల్

# రాయలసీమలో ఎగుమతి కేంద్రం

## రాష్ట్ర అభివృద్ధికి లులూ గ్రూప్‌తో కీలక ఒప్పందం







**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 14** :రాష్ట్రంలో వాణిజ్యం, పర్యాటకం, వ్యవసాయ ఎగుమతుల అభివృద్ధికి లులూ గ్రూప్ ముందు కు వచ్చింది. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో లులూ ఇంటర్నేషనల్ గ్రూప్ కీలక ఎంవోయూను కుదుర్చుకుంది. లులూ గ్రూప్ చైర్మన్, ఎండీ యుసుఫ్ అలీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాజీ ప్రభుత్వ నిర్ణయాలతో నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును తిరిగి రాష్ట్రానికి తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబా బు, విశాఖలో గూగుల్, ఆర్సెల్లార్ వంటి సంస్థ లు పెట్టుబడులు పెడుతుండటం లులూ మాల్ అభివృద్ధికి తోడ్పడుతుంది" అని అన్నారు. మూడేళ్లలో వరల్డ్‌క్లాస్ మాల్ నిర్మాణం పూర్తి కావాలని సూచించారు.లులూ మాల్ కేవలం షాపింగ్‌సెంటర్ మాత్రమే కాకుండా, విశాఖ పర్యాటక ఆకర్షణను పెంచే నిర్మాణంగా రూపొందనుందని సీఎం తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా 300కుపైగా మాల్స్ నడుపుతున్న లులూ సంస్థ కు అవసరమయ్యే ఫుడ్ ప్రొడక్ట్‌లను నేరుగా ఆంధ్రప్రదేశ్ రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

యుసుఫ్ అలీ మాట్లాడుతూ,ఏపీలో మామిడి, జామ పల్ప్, మసాలా ఉత్పత్తులను సేకరించి ఎగుమతి చేస్తామని,వచ్చే జనవరినుంచే రా ష్ట్రం నుంచి ఎగుమతులు ప్రారంభమవు తాయని,త్వరలోనే రాయలసీమలో లాజిస్టిక్ ప్రొక్యూర్మెంట్ ఎక్స్‌పోర్ట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు.విశాఖలో 13.83 ఎకరాల్లో, 13.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.1,066 కోట్లతో లులూ గ్రూప్ నిర్మించబోయే ఈ ఇంటిగ్రేటెడ్ వరల్డ్‌క్లాస్ మాల్ ద్వారా 5,000 మంది యువతకు ఉద్యోగావకా శాలు లభించనున్నాయి. భారత్‌లో 9వ లులూ మాల్‌గా, ఆంధ్రప్రదేశ్‌లో తొలి మాల్‌గా ఇది నిలిచింది.

## భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ

# అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాల మద్దతు





- సీఎం చంద్రబాబు విజన్ దేశాన్ని ముందుకు నడిపిస్తోంది
- ఏపీ యువతే అభివృద్ధి ఇంధనం

**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 14** :విశాఖలో ప్రారంభమైన 30వ సీఐఐ పార్టనర్ షిప్ సదస్సు దేశీయ%–%అంతర్జాతీయ పరిశ్రమల హబ్‌గా మారింది. రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రోత్సా హక పారిశ్రామిక విధానాలు ఏపీని దేశంలోనే వేగంగా ఎదుగుతున్న పెట్టుబడి కేంద్రంగా నిలబెట్టాయని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ప్రశంసించారు.

**ఏపీకి పెట్టుబడుల వేగం అమలుకు స్పీడ్ కరణ్ అదానీ**

అదానీ పోర్ట్స్ %ఽ% సెజ్ ఎండి కరణ్ అదానీ మాట్లాడుతూ, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినె స్‌లో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం. స్టార్టప్ రాష్ట్రంగా %ూూ% ఎదుగుతోంది. డేటా సెంటర్లు నుంచి పోర్టు అభివృద్ధి వరకు మా సంస్థ రాష్ట్ర పురోగతిలో భాగస్వామి అవుతోంది అని పేర్కొన్నారు.మంత్రి నారా లోకేష్ తీసుకుంటు న్న నైపుణ్యాభివృద్ధి చర్యలు పరిశ్రమల అవసరాలకు అచ్చుగుద్దినట్లున్నాయని ఆయన ప్రశంసించారు.

**అంతర్జాతీయ స్థాయి విమానాశ్ర యాల యుగం ప్రారంభం జీఎంఆర్ గ్రూప్**

జీఎంఆర్ గ్రూప్ అధినేత గ్రంధి మల్లిఖార్జునరా వు మాట్లాడుతూ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం ఏపీ అభివృద్ధిలో మైలురాయి అవుతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకోసిస్టం, ఎమ్మార్వో సెంటర్ భోగాపు రంలో రూపుదిద్దుకోనున్నట్లు వెల్లడించారు.

**సీబీఎన్ సృష్టించిన జీనోమ్వ్యాలీ నుంచే కోవిడ్ టీకా ఆవిష్కరణ భారత్ బయోటెక్**

సీఐఐ ఉపాధ్యక్షురాలు, భారత్ బయోటెక్ ఎండి సుచిత్రా ఎల్లా మాట్లాడుతూ, ఆవిష్కర ణలు, భాగస్వామ్యాలతోనే ఆత్మనిర్భర్ భారత్ సాధ్యం. మాజీ సీఎం చంద్రబాబు నిర్మించిన జీనోమ్ వ్యాలీ మా వంటి బయోటెక్ సంస్థలకు శక్తినిచ్చింది. అదే వ్యాలీలోనే కోవిడ్ వ్యాక్సిన్ రూపొందించాం అని తెలిపారు.

**వెయ్యి కిలోమీటర్ల తీరంతో దేశ గ్రోత్ ఇంజిన్ ఏపీ బజాజ్ ఫిన్‌సర్వ్**

బజాజ్ ఫిన్‌సర్వ్ చైర్మన్ సంజీవ్ బజాజ్ మాట్లా డుతూ, విశాఖ, విజయవాడ, రాజమండ్రి, శ్రీసిటీ, తిరుపతిలో యువత కోసం రాహుల్ బజాజ్ స్కిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం. ట్రేడ్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌కు %ూూ% గేట్‌వే" అని అన్నారు.

**ఏఐ, డేటా యుగంలో ఏపీ ముందంజ భారత్ ఫోర్జ్**

భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఎ1, డేటా టెక్ రంగాల్లో ఏపీ దేశానికే మార్గదర్శకం. షిప్‌బిల్డింగ్, టూరిజం రంగాల్లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడతాం" అని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువత నైపుణ్యాభివృద్ధికి ఏపి లో కీలక కార్యక్రమాలు జరుగుతున్నాయని వెల్లడించారు.

**ఏపీ ప్రజల కలలను నెరవేర్చే పెట్టుబడులు లులూ గ్రూప్**

లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీ మాట్లాడు తూ, చంద్రబాబు విజన్‌కు తగ్గట్టుగా రాష్ట్రంలో ని వివిధ ప్రాంతాల్లో అత్యాధునిక మాల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపిస్తున్నాం" అన్నారు.

# అస్వస్థతకు గురైన జర్రెల పాఠశాల విద్యార్థులను

# పరామర్శించిన ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజు





## కలుషిత ఆహారం ఘటనపై ఆరా

## బాధపడొద్దని తల్లిదండ్రులకి భరోసా

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 14**:అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం

జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో బుధవారం రాత్రి కలుషితమైన ఆహారం వల్ల సుమారు 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై పాడేరు ఎమ్మెల్యే, వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు గురువారం పాఠశాలని సందర్శించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నారు. "విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో లేదని, మెరుగైన వైద్యం అందిస్తున్నామని" వైద్యులు ఎమ్మెల్యేకి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఎలాంటి ఆందోళన అవసరం లేదు. పిల్లలు త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుంటారు" అని భరోసా ఇచ్చారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై విమర్శలు:**

ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన విశ్వేశ్వర రాజు, "ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక గిరిజన పాఠశాలల్లో వరుసగా ఇటువంటి కేసులు నమోదవుతున్నాయి" అని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి స్పందించకపోవడం తీవ్రంగా ఖండించారు.అదేవిధంగా, "గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జగనన్న గోరుముద్ద వంటి పథకాల ద్వారా నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకున్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం నాణ్యతలేని ఆహారం పెట్టి విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటోంది" అని విమర్శించారు.

**అధికారులు స్పందనలో నిర్లక్ష్యం:**

జర్రెల పాఠశాలలో విద్యార్థుల ప్రాణాల పైకి వచ్చిన విద్యార్థులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా కలెక్టర్, పీవో వంటి ఉన్నతాధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడం చాలా నిర్లక్ష్యంగా ఉంది" అని ఎమ్మెల్యే అన్నారు.ఎమ్మెల్యేతో పాటు స్థానిక ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, ఉపాధ్యక్షులు వంతాల అరుణ్‌కుమార్,నాయకులు రీమెల బాలకృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, కార్యదర్శి ముప్పల చిన్నబ్బాయి, వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపాల రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు గంగరాజు, చింతపల్లి మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## విశాఖపట్నం చేరుకున్న

# ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్

### ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ గణబాబు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 14 :** సామాఖ్య పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సదస్సులో పాల్గొనేందుకు భారతదేశ ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ రోజు ఉదయం విశాఖపట్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది.

ఉప రాష్ట్రపతిని ఆహ్వానించడానికి ముందుగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ప్రోటోకాల్ అధికారులతో కలిసి ఎయిర్‌పోర్టుకు చేరుకుని స్వాగతం పలికారు. పూల బొకే అందజేసి, విశాఖపట్నం పర్యటన విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

**సదస్సు ప్రాముఖ్యత..**

సీఐఐ సదస్సులో పరిశ్రమాభివృద్ధి, తీర ప్రాంత ఆర్థిక ప్రగతి, స్టార్టప్‌లు, పెట్టుబడుల అవకాశాలు వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశంలో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో పాటు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు కూడా పాల్గొంటున్నారు. ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ సదస్సులో ప్రధాన అతిథిగా పాల్గొని, "భారత ఆర్థిక వ్యవస్థలో తీర పట్టణాల పాత్ర" అనే అంశంపై కీలక ప్రసంగం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉప రాష్ట్రపతి పర్యటనను దృష్టిలో ఉంచుకుని నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎయిర్‌పోర్టు నుంచి సదస్సు వేదిక వరకు ప్రత్యేక మార్గాన్ని క్లియర్ చేసి, ట్రాఫిక్ పోలీసులచే నియంత్రణ చేపట్టారు.

# సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి

- పిజిఆర్ఎస్ కు 121 అర్జీలు
- తల్లికి వందనం అందని వారికి వెంటనే అందజేసేలా చర్యలు చేపట్టండి
- రెవెన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వర రావు




**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 14:** తల్లికి వందనం అందని వారికి వెంటనే అందజేసేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వర రావు సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 121 వినతులు వచ్చాయి. రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. వి.ఎస్ లోకేశ్వరరావు, గ్రామ సచివాలయ శాఖ జిల్లా నోడల్ అధికారి కుమార్ తో కలసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్ఓ విజ్ఞప్తి చేశారు.

పలు గ్రామాల నుండి తల్లికి వందనం డబ్బులు వారికి రాలేదని వచ్చిన మహిళలకు సంబంధిత స్కూలు యాజమాన్యంతో మాట్లాడి ప్రత్యేక దృష్టి సారించి ఆ సమస్యలు పరిష్కరించమని జిల్లా విద్యా శాఖదికారికి తెలియజేశారు.

ఈ వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ , రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, డిపివో కె.పి. చంద్ర శేఖర్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్, గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వహక ఇంజనీర్ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ కొండయ్య పడాల్, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆనంద్ పలువురు తహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ




**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 14:**పాడేరు - స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఓ అనకాపల్లి మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాకూరు వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం లో భాగం గా శ్రీ కృష్ణాపురం స్కూల్ లో చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని ఆడపిల్లలకు సైకిల్ లు పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా పాడేరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ సంగ్రామ్ జిత్ సాహెూ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్యార్థులు దూరా ప్రాంతాల లో ఉన్న విద్యార్థులకు వాహన సదుపాయాలు లేకపోవడం మరియు చలి వల్ల ఆటోలు సరైన సమయంలో రాకపోవడం జరుగుతుంది అని ఆ ఇబ్బంది గుర్తిస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈరోజు సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ అఖిల,ప్రిన్సిపాల్ మంజుల, ఎస్బిఐ మేనేజర్ సహెూ, డి.ఎమ్.ఎన్ శ్రీనివాస్ మరియు సిబ్బంది.

# పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా లైబ్రరీ వారోత్సవాలు ప్రారంభం.



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 14:**ప్రభుత్వా పాడేరు డిగ్రీ కళాశాలలో ఘనంగా లైబ్రరీ వారోత్సవాలు ప్రారంభం: తేదీ 14. 11.2025 నుండి 20.11.2025 వరకు వారోత్సవాలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి గారు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా లైబ్రరీ పితామహుడు శ్రీ ఎస్సార్ రంగనాథన్ ఫోటోకు పూలమాలవేసి కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు నివాళులర్పించారు. ఎస్సార్ రంగనాథ్ తెలియజేసిన ఐదు సూత్రాల గురించి వివరించారు. 1. పుస్తకాలు ప్రజల కోసం2. ప్రతి పాటకుడికి అతని పుస్తకం3. ప్రతి పుస్తకానికి దాని పాఠకుడు,4. పార్ట్ కుల సమయాన్ని ఆదా చేయడం,5. గ్రంథాలయం అనేది నిరంతరము అభివృద్ధి చెందుతూ ఉండాలని తెలియజేశారు.%ఞూాజ% కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయమును ఉపయోగించుకొని సేకరణ మరియు సేవలను సాంకేతికతను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ విభాగ్యపతి డాక్టర్ జానకిరామ్, కెమిస్ట్రీ విభాగ్యపతి డాక్టర్ జి గణేష్ , ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్ లైబ్రరీ ఇంచార్జ్ బి మణికుమార్, కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 30వ %జXX% సదస్సులో జీసీసీ స్టాల్‌ను పరిచయం చేసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 14:**విశాఖపట్నంలో నిర్వహించిన 30వ %జ××% సదస్సులో గిరిజన సహకార సంస్థ (%+జజ%) ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గురువారం అధికారికంగా పరిచయం చేశారు. గిరిజనుల చేత తయారయ్యే ఆర్గానిక్, హ్యాండ్‌క్రాఫ్ట్, విలువాధికరణ ఉత్పత్తులను సదస్సుకు విచ్చేసిన పరిశ్రమల ప్రతినిధులకు వివరిస్తూ జీసీసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ,

"గిరిజనుల ఆర్థిక సాధికారత కోసం జీసీసీ అమలు చేస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం అత్యంత ప్రశంసనీయం" అని పేర్కొన్నారు.

అదే విధంగా జీసీసీని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లడానికి అత్యధిక మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, గిరిజన ప్రాంతాల పురోగతికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చే ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు , గిరిజన సంక్షేమం కోసం సమర్థవంతమైన మార్గదర్శకత అందిస్తున్న గిరిజన శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి కి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గిరిజన ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రోత్సాహం గిరిజనుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తోందని ఆయన అన్నారు.

సదస్సుకు హాజరైన పలువురు పరిశ్రమల ప్రతినిధులు కూడా జీసీసీ ఉత్పత్తులపై ఆసక్తి చూపి, భవిష్యత్తులో భాగస్వామ్యం కోసం ముందుకు రావడం విశేషమైంది.

# శ్రిష్టి వరల్డ్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు







**గాజువాక : పెన్ పవర్ ,నవంబర్ 14**

శ్రిష్టి వరల్డ్ స్కూల్, విశాఖపట్నంలో చిల్డ్రన్ డే వేడుకలు ఆనందం, ఉత్సాహంతో నిర్వహించారు . కార్యక్రమం పాపా పాపా జీ అనే ఉల్లాసభరిత నృత్యంతో ప్రారంభమైంది. అనంతరం చాచా నెహ్రూ అండ్ హిస్ లిటిల్ ఫ్లవర్స్ అనే హృద్యమైన నాటికను, తరువాత హ్యాపీ చిల్డ్రన్ డే పాటకు ఆకట్టుకునే నృత్యాన్ని విద్యార్థులు ప్రదర్శించారు.

పలు తరగతుల విద్యార్థులు ఫోక్ డాన్స్‌లు, సెమీ-క్లాసికల్ ఫ్యూషన్, పండుగల ఆధారిత ప్రత్యేక నృత్యాలు వంటి వైవిధ్యభరిత సాంస్కృతిక కార్యక్రమాలు అందించారు. ఎనర్జీ, రంగుల హరివిల్లు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించిన కేరళ ఫోక్ డాన్స్ మరియు పంజాబీ బైసాఖీ నృత్యం ప్రేక్షకుల ప్రత్యేక అభినందనలు పొందాయి.

పాఠశాల డైరెక్టర్ సునీలా రాణి విద్యార్థులకు చిల్డ్రన్ డే శుభాకాంక్షలు తెలియజేసి, విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాదు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో విలువలు, క్రమశిక్షణ, సహానుభూతి, జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి శ్రిష్టి పాఠశాల కట్టుబడి ఉందన్నారు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మేఘనా కంఠం విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, చిల్డ్రన్ డే ప్రతి బాలుడిలోని అపారమైన సామర్థ్యాన్ని గుర్తు చేసే రోజు అన్నారు.

కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపాల్, చీఫ్ అకడమిక్ హెడ్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు హాజరై విద్యార్థుల ప్రదర్శనలను ప్రశంసించారు.

వేడుకలు ఆనందం ముగియగా, బాలలే శ్రిష్టి వరల్డ్ స్కూల్‌కు నిజమైన హృదయ స్పందనలు అనే సందేశాన్ని మరోసారి ప్రతిధ్వనింపజేశాయి.

# రింతాడ జిటిడబ్ల్యూహెచ్ బాలికల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ కేంద్రంలోని జిటిడబ్ల్యూహెచ్ బాలికల పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర మాట్లాడుతూ ,

"బాలలే దేశ భవిష్యత్తు. వారి అభివృద్ధి, విద్య, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలి. పిల్లలలో సృజనాత్మకత, సేవా భావం, నైతిక విలువలను పెంపొందించడం సమాజ బాధ్యత" అని పేర్కొన్నారు.బాలల హక్కులు, విద్య ప్రాధాన్యత, జవహర్లాల్ నెహ్రూ పిల్లలపై చూపిన ప్రేమ వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలను మరింత ఆనందభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ గంగాభవాని ఉపాధ్యాయులు చల్లంగి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బాలల దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 13వ అదనపు జిల్లా న్యాయస్థానానికి అదనపు

- పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రొయ్య విశ్వనాథ్
- 14వ అదనపు జిల్లా న్యాయస్థానానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విశ్వనాథ్ ఎంపిక





**గాజువాక: పెన్ పవర్ ,నవంబర్ 13**

గాజువాక కు చెందిన సీనియర్ న్యాయవాది రొయ్య విశ్వనాథ్ ని 13వ అదనపు జిల్లా న్యాయస్థానానికి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విశ్వనాథ్ ను ప్రభుత్వం నియమించడం జరిగినది. గురువారం రాష్ట్ర ప్రభుత్వం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది .గత 18 ఏళ్లగా రొయ్య విశ్వనాథ్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ అనేక రకములైన కేసులను వాదించడం జరిగినది . విశ్వనాథ్ గతంలో జిల్లాలో మహిళా శిశు సంక్షేమశాఖ న్యాయవాదిగా సేవలందించినదితో పాటు గాజువాక బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కూడా బాధ్యతల నిర్వహణలో ప్రత్యేక సేవలు అందించారు . అనేక కేసులలో పేదవారికి ఉచిత న్యాయ సహాయం చేయడం మరియు వృత్తి పట్ల అంకితభావం, క్రమశిక్షణకు ఈ గౌరవం దక్కిందని అనుకుంటున్నారు . సీనియర్ న్యాయవాది రొయ్య విశ్వనాథకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతను అప్పగించడంపై న్యాయవాద వర్గం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామకంతో గాజువాక బార్ అసోసియేషన్ సభ్యులు ,న్యాయవాది ఆదారి కిరణ్ వెంకటేశ్వరరావు ,న్యాయవాదిలు అభినందనలు తెలిపారు .

# విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**కుర్మన్నపాలెం : పెన్ పవర్ ,నవంబర్ 14** దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విజ్ఞాన్ వాహిని లైబ్రరీలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. బి. అరుంధతి ముఖ్య అతిథిగా హాజరై వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. అరుంధతి విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రంథాలయాలు జ్ఞానానికి నికేతనమని, ప్రతి విద్యార్థి వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. భారత ప్రజా గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రామనయ్య గారిని, గ్రంథాలయ శాస్త్రానికి పునాది వేసిన డా. ఎస్. ఆర్. రంగనాథన్ గారిని ఈ కార్యక్రమంలో స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని లైబ్రరీ మెంబర్ సెక్రటరీ డా. టీ. సంధ్య కుమారి పర్యవేక్షణలో, లైబ్రరీ సిబ్బంది ఏ. ఏ. ఎల్. వినీలా, పీవీఎస్. సత్యనారాయణ, పి. లక్ష్మీ దేవి కలిసి విజయవంతంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్, డీన్స్, హెచ్ఓడీలతో పాటు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు.

## బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 14 పెన్ పవర్.** మండలం లో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రజిని ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే %ఁ% ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా భారతదేశ తొలి ప్రధాని జెవహర్ లాల్ నెహ్రూ జెయంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. భారత దేశ స్వతంత్రం కోసం పోరాడిన జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు ఈ రోజేనాని గుర్తుచేశారు. నెహ్రూ కు బాల బాలికాలంటే ఆయనకు ఎంతో ఇష్టమని కావున ఆయన పుట్టినరోజు నాడే బాలల దినోత్సవం వేడుకలు జెరుపుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే విద్యార్థినులు క్రమ శిక్షణతో చదువుకొని మంచి స్థాయికు ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం విద్యర్డులకు పెన్ లు,పుస్తకాలు వాటర్ బాటిల్స్, పంపిడిచేసారు. ఈ కార్యక్రమనికి. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్,కద్రక కళావతి. నియోజకవర్గం మహిళా కార్యదర్శి,వేంపటాపు భారతి. ఎమ్ఈఓ, చంద్రశేఖరావు. పాఠశాల ఉపాధ్యాయులు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సింహాచల దేవస్థానం మాజీ ధర్మకర్త డా. పి.వి.జి.ఆర్కు నివాళి

రాచరికంలో పుట్టి సామ్యవాదాన్ని అనుసరించిన మహాదాత



**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 14 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం మాజీ అనువంశిక ధర్మకర్త డాక్టర్ పూసపాటి విజయరామ గజపతిరాజు (డా. పి.వి.జి.రాజు) 30వ వర్ధంతి సందర్భంగా దేవస్థానం గోశాలలో శుక్రవారం భక్తిపూర్వకంగా నివాళులు అర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, డా. పి.వి.జి. రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏఈఓ తిరుమలేశ్వరరావు మాట్లాడుతూ రాజుల వంశంలో జన్మించినప్పటికీ, డా. పి.వి.జి. రాజుగా సామాన్య ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా విద్యారంగ అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసారని చెప్పారు. ఆయనను సామ్యవాదాన్ని ఆచరించిన మహాదాత, విద్యా ప్రదాతగా కీర్తించారు. సింహాచల దేవస్థానం పూర్వ వైభవం పునరుద్ధరణకు, ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలు ఎప్పటికీ మరవలేనివని అన్నారు. ఆయన భక్తి, సేవా తపన నేటి తరానికి ఆదర్శమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు (హరి), పర్యవేక్షణ అధికారులు సునీలు, జి.వి.ఎస్.కె. ప్రసాద్, గోశాల సిబ్బంది, సీనియర్ సహాయకుడు వాసు, మాజీ బోర్డు సభ్యుడు నరసింహనాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మనాభనగర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 14 :** జీవీఎంసీ 92వ వార్డు పరిధిలోని పద్మనాభ నగర్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పద్మనాభనగర్ గ్రామాభ్యుదయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలలు ప్రత్యేక వేషధారణలతో పాల్గొని వేడుకలను మరింత సందడిగా మార్చారు. పిల్లలకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు డ్రాయింగ్ పోటీలను కూడా నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత నందవరపు సోములు మాట్లాడుతూ, "ప్రతి ఏడాది బాలల దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించడం మా ఆనవాయితీ. పిల్లలు ఆటలు, పాటలతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను బయట పెట్టే వేదిక ఇదే. వీరికి సృజనాత్మకత పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల బాధ్యత" అని పేర్కొన్నారు. పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేలా పోటీలు నిర్వహించడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా దేశపు తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. ఉమారాణి, ఉపాధ్యాయులు పేరి నాయుడు, సంఘం ఉపాధ్యక్షులు వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, మత్స్యవరపు గౌరీ ప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక మెరైన్ టెక్నాలజీ హబ్‌కు మార్గం సుగమం

మంత్రి నారా లోకేష్‌తో సాగర్ డిఫెన్స్ ప్రతినిధుల భేటీ





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 14 :** విశాఖపట్నం: మానవరహిత సముద్ర వ్యవస్థ లు, అటానమస్ వెసల్స్, డిఫెన్స్ సొల్యూషన్స్ రంగాలలో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన సాగర్ డిఫెన్స్ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. సమావేశంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, భారతదేశాన్ని మెరైన్ రోబోటిక్స్ మరియు డిఫెన్స్ ఇన్నొవేషన్లో శ్రేష్ఠ స్థానానికి తీసుకెళ్లడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలి పారు. దిగుమతులపై ఆధారపడకుండా, స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేయడంలో తాము ముందంజలో ఉన్నామని చెప్పారు. మెరైన్ రోబోటిక్స్, నావిగేషన్ సిస్టమ్‌లలో తమకు పలు పేటెంట్లు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, 1057 కి.మీ.ల విస్తీర్ణం కలిగిన ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం మెరైన్ టెక్నాలజీ అభివృద్ధికి అత్యంత అనువైనదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యా ధునిక మెరైన్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని ప్రతినిధులను కోరారు. ఎఐ, ఐఓటీ, స్వయం ప్రతిపత్తి టెక్నాలజీలను మరింతగా అభివృద్ధి చేసే దిశగా దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో మెరైన్ టెక్ మరియు డిఫెన్స్ ఇన్నొవేషన్ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నందున, ఇలాంటి సంస్థల సహకారం ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్తుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

# పరిశ్రమల బోర్డు డైరెక్టర్ ముగడ రాజారావు కు అభినందల వెల్లువ

అభినందించిన ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**విశాఖ తూర్పు,పెన్ పవర్,నవంబర్ 14:** "ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ "గా నియమితులైన ముగడ రాజారావును 11 వ వార్డు ముస్తఫా కాలనీ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించి ప్రార్ధనలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె.కలిశా, కమిటీ కమల్ భాష, యాసీన్ బాబా,జానీ, మీరా మొహద్దీన్, ఫిరోజ్, ఎం.డి.ఆలీ,ఎస్.కె. సత్తార్, షానూర్,ఆయనను అభినందిస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు,

# పదో తరగతి పరీక్షల కేంద్రాలను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ ఆర్. శశి కుమార్

గూడెం కొత్తవీధి మండలంలో పాఠశాలల పర్యటన





గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 14:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని జి.టి.డబ్ల్యూ.హెచ్ బాలికల ఉన్నత పాఠశాల మరియు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలను అసిస్టెంట్ కమిషనర్, గవర్నమెంట్ ఎగ్జామినేషన్ విభాగం ఆర్. శశి కుమార్ గురువారం పరిశీలించారు. రాబోయే పదో తరగతి ప్రభుత్వ పరీక్షల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పరీక్షల సమయంలో పాటించాల్సిన నియమాలు, భద్రతా చర్యలు, పరీక్షా కేంద్రాల ఏర్పాట్లు వంటి అంశాలపై ఆయన పాఠశాల సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం రెండు పాఠశాలలోని పరీక్షా కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో జి.టి.డబ్ల్యూ.హెచ్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పల్లవి, ఉపాధ్యాయులు ముక్కలి గణేశ్వరరావు, ముక్కలి కామేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.వి ప్రసాద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా,జీకే వీధి మండలం జర్రెల ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారు అన్న విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. ప్రసాద్ గురువారం హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వివరాలు తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నట్లు, వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఎం.వి.వి ప్రసాద్ విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ప్రశ్నించారు.

**"పౌష్టికాహారంలో రాజీ వద్దు" – ఎం.వి. ప్రసాద్:**

ఇకపై వసతి గృహాల్లో ప్రభుత్వం అందించే పౌష్టికాహారం నాణ్యతపై రాజీ పడకూడదని ఆయన సూచించారు. అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ జయలక్ష్మి ప్రతి వసతి గృహాన్ని తరచూ సందర్శించి పర్యవేక్షించాలని కోరారు. హాస్టళ్లలో ప్రధానోపాధ్యాయులు, హౌస్ అధికారితో పాటు వార్డెన్లు మెనూ ప్రకారం విద్యార్థులకు సరైన ఆహారం అందించేలా ఎటిడబ్ల్యూఓ పర్యవేక్షణను కఠినం చేయాలని తెలిపారు. ఈ సందర్శనలో కూటమి నాయకులు, టిడిపి మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి,ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 14 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం నందమూరి నగర్ ప్రాంతంలో నిర్వహించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మల్ల విజయ ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ 92వ వార్డు వైస్ ప్రెసిడెంట్ కొండపు సత్తిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది.

జనంలో అవగాహన కల్పిస్తూ, మెడికల్ విద్య అందరికీ అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ఈ సంతకాల సేకరణ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీని ప్రైవేటీకరించే చర్యలు ప్రజలకు భారం అవుతాయని, పేదవర్గాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని కార్యకర్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగ సెక్రటరీ ఎస్.కె.బాషా, అలాగే జగన్, సన్యాసిరావు, ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు. వార్డు కార్యకర్తలు, వైఎస్ఆర్ కార్యకర్తలు, స్థానిక కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను సంతకాలు చేయిస్తూ, ప్రభుత్వ నిర్ణయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి, లక్ష్యం అయిన కోటి సంతకాల సేకరణను త్వరితగతిన పూర్తి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆదరణ పెరుగుతున్నదని, ప్రతి వర్గం నుంచి మద్దతు లభిస్తోందని వారు తెలిపారు.

## వంచుల సర్పంచును పరామర్శించిన ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ సర్పంచ్ వనపల కాసులమ్మ అస్వస్థతతో బాధపడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు శుక్రవారం వీరవరంలోని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. సర్పంచ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిబాబు, వైసిపి నాయకులు పోత్తూరు గంగరాజు, చింతపల్లి వైసిపి నాయకులు, నియోజకవర్గ వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 14:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో దాతలు అందించిన ఎలక్ట్రికల్ వాహనాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం ప్రారంభించారు. తొలుత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు రూ.20 లక్షల విలువ చేసే ఈ వాహనాలను విక్టరీ బజార్ అధినేత గొలుగూరి వెంకటరెడ్డి ఆలయానికి విరాళంగా అందజేశారని ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకట్రాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు తెలిపారు.

భక్తుల సౌకర్యార్థం ఈ వాహనాలను వినియోగించనున్నట్లు ఆలయ అధికారులు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీనగర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు







**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 14 :** జీవీఎంసీ 91 వ వార్డు, ఈ బ్లాక్, లక్ష్మీనగర్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రారంభంగా భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా, ఐదవ తరగతి విద్యార్థి పోలసపల్లి సిద్దు మరియు నాలుగో తరగతి విద్యార్థిని ఎత్తుల లోహిత పుట్టినరోజులు రావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేయించి విద్యార్థులతో కలిసి ఆనందంగా వేడుకలు జరిపారు. చిన్నారుల్లో ఉత్సాహం ఉరకలెత్తింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు ఎం. మోహన్ రావు, పి.వి. చాముండేశ్వరి, బి.వసంతలక్ష్మి, కే.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పిల్లల సృజనాత్మకతను వెలికి తెచ్చే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, బాలల దినోత్సవం పిల్లల హక్కులు, వారి అభివృద్ధి, వారి సంతోషం గురించి గుర్తుచేసే రోజు అంటూ పేర్కొన్నారు. పిల్లలు ఆనందంగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అనకాపల్లి జిల్లాలో మాదకద్రవ్యాలపై అవగాహన సైకిల్ యాత్రతో







**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 14 :** మాదకద్రవ్యాల నిర్మూలన, యువత, విద్యార్థుల్లో అవగాహన పెంపునకు విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి, ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంలో జరుగుతున్న అభ్యుదయం సైకిల్ యాత్రకు ప్రజలు విస్తృతంగా స్పందిస్తున్నారు. కోటవురట్లలో ఎంఆర్ఓ త్రినాధ్ రావు, ఎంపీడీవో చంద్రశేఖర్ యాత్రను ప్రారంభించారు. ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో కోటవురట్ల, జల్లూరు, శంకుపూర్, ఎండపల్లి గ్రామాల్లో పాంప్లెట్ల పంపిణీ, ఇంటరాక్షన్ కార్యక్రమాలు, మొబైల్ యూనిట్ల ద్వారా అవగాహన నిర్వహించారు. నర్సీపట్నం రూరల్‌లో ఎస్సై రాజారావు భాష్యం స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించగా, నర్సీపట్నం టౌన్‌లో కెన్విన్ స్కూల్ జంక్షన్ వద్ద మానవహారం ఏర్పాటైంది. డీఎస్పీ పి. శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ రేవతమ్మ, గోవిందరావు, ఎస్సై రాజారావు పాల్గొన్నారు. విశాఖపట్నం రేంజ్‌లో డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా ఐదు జిల్లాల్లో పునరావాస సేవలు వేగవంతమయ్యాయి. ఇప్పటివరకు 397 మంది గుర్తించబడగా, వారిలో ఎంతోమందికి పునరావాస సేవలు అందించారు. డీఐజీ, ఎస్పీ ప్రజలను మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఉచిత, గోప్యతతో డీ-అడిక్షన్ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సమాచార కోసం టోల్ ఫ్రీ 1972, సమీప పోలీస్ స్టేషన్లు, గ్రామాల్లోని డ్రాప్‌బాక్స్‌లు ఉపయోగించవచ్చు.

## ఏయూ శతాబ్ది వేడుకల్లో భాగంగా నవంబర్ 25-27 తేదీల్లో స్టూడెంట్స్ ఫెస్ట్

పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఏయూ వీసీ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్




**ఎ. యు. పెన్ పవర్, నవంబర్ 14. :** విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 25, 26, 27 తేదీల్లో ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో "ఏయూ స్టూడెంట్స్ ఫెస్ట్ 2025"ను నిర్వహిస్తు న్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫెస్ట్ పోస్టర్‌ను ఏయూ వీసీ ప్రొ. జి.పి. రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొ. కె. రాంబాబు, రెక్టర్ ప్రొ. పి. కింగ్ కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రొ. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాదు, సాంస్కృతిక రంగంలో కూడా తమ ప్రతిభను ప్రతిభను చాటుకోవాలని సూచించారు. పూర్తి స్థాయి వ్యక్తిత్వ వికాసానికి ఇలాంటి ఉత్సవాలు వేదిక గా నిలుస్తాయని చెప్పారు. శతాబ్ది వేడుకలను విద్యార్థులంతా ఉత్సాహంగా జరుపుకోవాలని, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫెస్ట్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిం చాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ కార్యదర్శి డి. వెంకటరమణ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం స్టూడెంట్స్ ఫెస్ట్‌ను నిర్వహిస్తుందని, ఈసారి కూడా మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫెస్ట్‌కు విద్యార్థులు గూగుల్ ఫారమ్ ద్వారా ఆన్లైన్ నమోదు చేసుకోవాలని సూచించారు. సందేహాల కోసం 9989789035, 83742931 38 నంబర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షురాలు ఎం. కుసుమాంజలి, జిల్లా అధ్యక్షులు జి. అజయ్, సంజయ్, హర్షిత్, ప్రగతి, నిఖిల్, మానస, సునీల్‌తో పాటు యూనివర్సిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులందరూ ఈ సాంస్కృతిక మహోత్సవంలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలుగులోనికి తేవాలని నిర్వాహకులు కోరారు.

## కే.జీ.హెచ్ పోషకాహార కేంద్రంలో బాలల దినోత్సవానికి హర్షధ్వనులు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 14 :** కింగ్ జార్జ్ హాస్పిటల్ పోషకాహార పునరుద్ధరణ కేంద్రంలో ఎన్ ఆర్ సి మార్చి బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. కేంద్రంలో చికిత్స పొందుతున్న చిన్నారులకు బహుమతులు, స్వీట్లు అందజే యడంతో వార్డులంతా పిల్లల నవ్వులతో కళకళలాడాయి. వేడుకలతో పాటు ఎన్ ఆర్ సి వార్డు ల్లో రెండు కొత్త 2-టన్నుల ఎయిర్ కండిషనర్లను ప్రారంభించారు. ఈ సదుపాయాలు పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు మరిం త సౌకర్యవంతమైన, ఆరోగ్య అనుకూల వాతావరణాన్ని కల్పించనున్నాయి. ఈ సందర్భంగా శిశువైద్య విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ పిల్లలు మానవ సమాజానికి భవిష్యత్తు. వారిని పోషించడం సేవగా భావించే అవకాశం అని చెప్పారు. ఎన్ ఆర్ సి బృందం చేస్తున్న అంకితభావ సేవలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో శిశువైద్య ప్రొఫెసర్ డాక్టర్ రత్నకుమారి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యకుమారి, ఎన్ ఆర్ సి వైద్య అధికారి డాక్టర్ హేమ పాల్గొని చిన్నారులు, వారి తల్లిదం డ్రులతో మాట్లాడారు.

ప్రతి బిడ్డకు ప్రేమ, శ్రద్ధ, గౌరవంతో సేవ చేయాల న్న విభాగం లక్ష్యాన్ని ఈ వేడుక మరోసారి ప్రతిబింబించింది.

# పాఠశాలలు ఇలా చిన్నారులు చదువు ఎలా మరి





**అనంతగిరి నవంబర్14. పెన్ పవర్** పాఠశాలలు ఇలా ఉంటే చిన్నారుల చదువు ఎలా కొనసాగుతుందని దాసరి తోట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అనంతగిరి మండలం చిలకలగడ్డ పంచాయతీ దాసరి తోట గ్రామంలో పాఠశాల భవనం లేక చిన్నారులు రేకుల షెడ్డు లోనే విద్యనభ్యసించే పరిస్థితి ఏర్పడింది. పాఠశాల భవనం పాతబడిపోవడంతో కూలిపోయింది. చిన్నారులకు పాఠశాల భవనం లేకపోతే మరొక పాత భవనంకు ఆనుకొని ఉపాధ్యాయుల సొంత నిధులతో రేకుల షెడ్డుగా ఏర్పాటు చేసుకొని చిన్నారులకు విధ్యా బోధన చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేయిస్తూ పరిపాలన సాగిస్తున్నారు. ప్రధానంగా పాఠశాలలను గుర్తించి పాఠశాల నిర్మాణాలు చేస్తే బాగుంటదని దాసరి తోట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాయకులు ఎలక్షన్ ముందు వస్తారని, ఉత్తుత్తి మాటలు చెప్పి వెళ్ళిపోతారని, పాఠశాలలు లేని గ్రామాలను గుర్తించి పాఠశాలల కొరకు చర్యలు తీసుకుంటే ఎంతో బాగుంటాదని, లేకుంటే చిన్నారి చదువులు పునాది స్థాయిలోనే భూస్థాపితం అవుతాయని, ఇప్పటికైనా మండల నాయకులు అధికారులు చొరవ చూపి చిలకల గడ్డ పంచాయతీ పరిధి దాసరి తోట గ్రామంలో పాఠశాల నిర్మాణం కొరకు చర్యలు తీసుకొని వేగవంతంగా నిర్మాణ పనులు చేయించి విద్యార్థిని విద్యార్థులకు అప్పచెప్పాలని, లేనిపక్షంలో విద్యాశాఖ మంత్రి కు వినతి పత్రం అందించడం జరుగుతుందని పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న చిన్నారుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు.



## బాలల దినోత్సవ వేడుకల్లో సిరమ్మ సందడి

### ధర్మపురిలో అట్టహాసంగా చిన్నారుల మహోత్సవం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 14** :విజయనగరం జిల్లా ధర్మపురి ప్రాంతంలోని సిరి సహస్ర రైజింగ్ ప్యాలెస్ లో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ నాయకత్వం వహించారు. ధర్మపురి పరిసర గ్రామాల నుండి వచ్చిన సుమారు 200 మంది చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిరమ్మ చేతులపై ప్రారంభమైన కేక్ కటింగ్‌తో వేడుకలు మరింత ఉత్సాహంగా మారాయి. పిల్లల కోసం ప్రత్యేకంగా వినోద కార్యక్రమాలు, ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రతి పిల్లవాడికి పుస్తకాలు, పెన్సిల్స్, కంపాస్ బాక్సులు, స్కేల్‌లు అందజేశారు. అనంతరం అందరికీ ఫలహారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ,నేటి బాలలే రేపటి సమాజ నిర్మాతలు. శిక్షణ, విలువ లతో పెరిగే పిల్లల వల్లే మంచి సమాజ నిర్మాణం సాధ్యం. బాలల హక్కులు, వారి భవిష్యత్తు నిర్మాణంలో విద్య కీలకం అని సందేశం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్య క్షుడు తోట వాసు, సంఘ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర రియల్ ఎస్టేట్‌కు కొత్త ఊపు

### విశాఖలో నరేడ్కో ప్రాపర్టీ షో సందర్శించిన వీఎమ్ఆర్డిఏ చైర్మన్, మెట్రో కమిషనర్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 14** :విశాఖపట్నంలో గాదిరాజు ప్యాలెస్‌లో నరేడ్కో ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రాపర్టీ షోను వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మరియు మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు వివిధ రియల్ ఎస్టేట్ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.సందర్శన అనంతరం మాట్లాడుతూ వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ , విశాఖలోని రియల్ ఎస్టేట్ సంస్థలు ఒక్క వేదికపైకి వచ్చి ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం కొనుగోలుదారులకు నేరుగా సంస్థలతో మాట్లా డే అవకాశం, సందేహ నివృత్తి సౌకర్యం కల్పించ డం ద్వారా ప్రాపర్టీ కొనుగోలు మరింత సులభత రం అవుతుందని పేర్కొన్నారు.

అలాగే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విశాఖకు టీసీఎస్, గూగుల్ వంటి ప్రముఖ ఐటీ సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయని, దీంతో రియల్ ఎస్టేట్ రంగం ఉత్తరాంధ్రలో వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధాన రహదారులు త్వరలోనే పూర్తికానున్నాయని, వి.ఎం.ఆర్.డి.ఎ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు.మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నట్లు విశాఖను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందన్నారు. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఈ ప్రాంతం ఊహించని వేగంతో అభివృద్ధి చెందతుందని, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు ఇది అత్యుత్తమ సమయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జి సి సి చైర్మన్ శ్రవణ్ కుమార్, నరేడ్కో ప్రతినిధులు చక్రధర్, సురేష్, సుబ్బారావు, హుస్సేన్, వెంకన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మజీద్ సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మజీద్ సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు.డాక్టర్ మజీద్ అందిస్తున్న వైద్య సేవల వల్ల జర్రెలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎక్కువ శాతం మంది రోగులు జర్రెల ప్రభుత్వ ఆసుపత్రినే ఆశ్రయిస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్నందుకు డాక్టర్ మజీద్‌ను అభినందించారు.అదే విధంగా జర్రెల జిటిడబ్ల్యుహెచ్ పాఠశాలలో కల్తీ ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే, వారికి అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకుని వైద్య సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మణిదీప్, ఎంపీపీ బోయిన కుమారి, వైసిపి వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు వనపల రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జోన్ లెవెల్ వెల్ కమ్ ది లీడర్ టాప్ ఏజెంటుగా మఠం విశ్వనాధం పడాల్

- జ్ఞాపికతో ఘన సత్కారం.
- హైదరాబాద్ లో ఎల్ ఐసి సిఈఓ, ఎండి అర్ దొరైస్వామి చేతులు మీదుగా ఘనంగా సత్కారం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 14.**
మూడురాష్ట్రాల్లో జోన్ లెవెల్ ఎల్ఐసి టాప్ ఏజెంట్ల వెల్ కమ్ ది లీడర్ కార్యక్రమంలో మఠం విశ్వనాథపడాల్ మొదటి స్థానంలో నిలిచారు. హైదరాబాదులో జరిగిన వెల్ కమ్ ది రీడర్ పురస్కరించుకుని శుక్రవారం ఎల్ఐసి సీఈవో, ఎండి ఆర్ దొరై స్వామి చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు ఘనంగా సత్కరించారు. వివరాల ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) ముంచంగిపుట్టు మండలం, సుజనకోట పంచాయతీ కొత్త సుజన కోట గ్రామానికి చెందిన మఠం విశ్వనాథ పడాల్ 2018 నవంబర్ ఎల్ఐసి ఏజెంట్ గా చేరి అంచె లంచెలుగా ఎదిగి ఈరోజు మూడు రాష్ట్రాల్లో జోనల్ ఎల్ఐసి టాప్ ఏజెంటుగా టాప్ లెవెల్ నిలిచి ఎల్ఐసి సిఈఓ, ఎండి ఆర్ దొరై స్వామి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో జ్ఞాపికతో పాటు దుస్సాలువాతో సన్మానించారు. ఎల్ఐసి ఏజెంట్ గా చేరినప్పటి నుండి ముంచంగిపుట్టు పెదబయలు మండలాలతో పాటు తదితర ప్రాంతాలలో ఎల్ఐసి పాలసీదారులకు ఎల్ ఐ సి ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ఎల్ఐసిలో అనేకమందికి చేర్పిస్తూ అందరి మన్ననలు పొందుతూ టాప్ ఏజెంట్ గా సత్కారం అందు కోవటం గొప్ప విశేషం. దీన్ని గుర్తించిన ఎల్ఐసి సీఈవో, ఎండి హైదరాబాదులో జరిగిన వెల్ కమ్ ది లిడర్ కార్యక్రమంలో సన్మానించారు. దీంతో కుటుంబీకులు స్నేహితులు శ్రేయోభిలాషులు ఎల్ఐసి పాలసీ దారులు సన్మాన గ్రహీత మఠం విశ్వనాధ పడాల్ కు అభినందనలు తెలియజేశారు.

## కితలంగి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్ వాడీ భవనం పూర్తి చెయాలంటున్న గిరిజన మహిళ సంఘం మండల అధ్యక్షురాలు కాసులమ్మ



**అనంతగిరి నవంబర్ 14 పెన్ పవర్** అసంపూర్తిగా ఉన్న కితలంగి అంగన్ వాడీ భవనాన్ని పూర్తిచేయాలని గిరిజన మహిళ సంఘం మండల అధ్యక్షురాలు స్వాబి కాసులమ్మ డిమాండ్ చేశారు. ఆమె శుక్రవారం విలేఖల సమక్షంలో మాట్లాడారు అనంతగిరి మండలం కోనాపురం పంచాయతీలో పరిధి కితలంగి గ్రామంలో 2015వ సంవత్సరం భవన నిర్మాణం పని మొదలు పెట్టి నేటికి పూర్తి కాకపోవడం నాయకులు నిర్లక్ష్యమని, గతంలో ఇదే తెదేపా అధికారంలో ఉన్నప్పుడు సుమారు 12లక్షలతో అంగన్ వాడీ భవన నిర్మాణానికి నిదులొచ్చాయి. పంచాయతీరాజ్ శాఖ నుండి మంజూరు అయిందని అయితే భవన నిర్మాణం చేయుటకు గుత్తేదారుడు మధ్యలోనే అసంపూర్తిగా వదిలేసారని దీనితో అంగన్వాడి కేంద్రంలో ఉండవలసిన పిల్లలు అద్దె భవనంలో ఉంటున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి మరియు సంబంధిత అధికారులు చొరవచూపి అంగన్ వాడి కేంద్రం నిర్మాణం దశలో అసంపూర్తిగా వదిలేసిన గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న అంగన్ వాడి భవనాన్ని పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## నీటి సౌకర్యం కల్పించాలని గిరిజన మహిళల ఆందోళన

- కలుషితమైన నీరు త్రాగుతున్నామని ఆవేదన.
- సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను డిమాండ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 14.**మండలంలో గల గిరిజన సహకార సంస్థ గోదాము ఎదురుగా ఉన్న వీధుల్లో 13 కుటుంబాలకు తక్షణమే త్రాగునీటి సౌకర్యం కల్పించాలని జిసిసి గోదాము చుట్టూ ప్రక్కల ఆదివాసి గిరిజన మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కించాయిపుట్టు పంచాయితీ సచివాలయం కార్యదర్శి సింహాచలంకు వినతిపత్రం సమర్పించారు. వివరాలు ప్రకారం.. జిసిసి గోదాము ఎదురుగా శ్రీనివాస ఏజెన్సీస్ సిమెంట్ దుకాణం అనుకోని ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ బోర్వెల్ ఉంటుండగా అక్కడ సిమెంట్ షాప్ నిర్మించడం వల్ల ఆ సిమెంట్ షాప్ సిమెంట్ దుమ్ము, దూళి వలన బోరు లోపల వెళ్ళి కలుషితమై బురద నీరు తాగుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బోరు మరమ్మతులు గురైందని మహిళలు తెలిపారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సింహాచలం స్పందిస్తూ హుటాహూటిన మరమ్మతులు గురైన బోరును పరిశీలించి తాత్కాలికంగా బోరును మర్మతులు చేసి ఉపయోగించుకునే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం.శ్రీను, క్లస్టర్ పీసా ఉపాధ్యక్షుడు పూజారి సుబ్బారావు, కించాయిపుట్టు పిసా క్లస్టర్ ఉపాధ్యక్షుడు పద్మనాభం స్పందిస్తూ ఘటన స్థలానికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకొని పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవో తక్షణమే ముంచంగిపుట్టు టౌన్ లో ఉన్న అన్ని గ్రామాలకు సంతబయలు వీధి, మినుములుపుట్టు, హాస్పటల్ వీధి సంతబయలు, హెూలీ గ్రౌండ్ వీధి అన్ని విధులలో మంచినీరు సౌకర్యం కల్పించాలని నూతన బోర్స్ తవ్వించి మంచినీటి కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఎంపిడిఓ కార్యాలయంలో ఆందోళనా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి ఏరియా ఆదివాసి గిరిజనులు మహిళలు వంతాల రుక్మిణి, రాధా, షణ్ముఖ, కిరణ్, సుబ్బారావు, నల్లమరి తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా టిడిపి కమిటీల ప్రమాణ స్వీకారం





**నర్సీపట్నం, పెన్ పవర్ ( నవంబర్ 14) :** తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం నర్సీపట్నంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సుమారు 1800 మంది కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో మండల కమిటీలు, మండల అనుబంధ కమిటీలు, గ్రామ కమిటీలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, మున్సిపాలిటీ వార్డు కమిటీల సభ్యులు ఉన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడుగా చింతకాయల రాజేష్, కార్యదర్శిగా లాలం మురళికృష్ణ, నర్సీపట్నం మండలం సుకల అప్పలనాయుడు, మాకవరపాలెం మండలం అధ్యక్షులుగా ఆర్ వై పాత్రుడు, నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, గొలుగొండ అధ్యక్షులు తారక వేణుగోపాల్ లు ఎన్నికయ్యారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, జిల్లా జనరల్ కార్యదర్శి లాలం కాశీ నాయుడు పాల్గొన్నారు.

**కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది: తాతయ్య బాబు**

ఈ సందర్భంగా బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ, టీడీపీ కార్యకర్తగా కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ నిజాయితీగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి పనులను గ్రామస్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలందరికీ వివరించాలని కోరారు. మరో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**అయ్యన్నకు వెన్నుదన్నుగా నిలిచారు: జ్యోతుల నవీన్**

అనంతరం జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు చూపించిన ఆదరణ ఎన్ని జన్మలెత్తినా మర్చిపోలేనని అన్నారు. గత ప్రభుత్వ రాక్షస పాలనలో అయ్యన్న గారికి వెన్నుదన్నుగా ఉన్న మీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎంత పెద్ద వ్యక్తి అయినా తప్పు చేస్తే నేరుగా చెప్పే ఏకైక వ్యక్తి అయ్యన్న అని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు కార్యకర్తల కోసం ఆలోచించే అరుదైన వ్యక్తి విజయ్ అని, రాబోయే రోజుల్లో మీకు నాయకుడిగా వచ్చే వ్యక్తి విజయ్ అని అన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీకి నియోజకవర్గంలో ఎదురులేని పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు.

**కార్యకర్తలకు అండగా ఉంటాం: చింతకాయల విజయ్**

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ?విజయ్ మాట్లాడుతూ కొంతమందికి పార్టీలో ఒక్కోసారి ప్రాధాన్యత లేకున్నా అందరూ పార్టీకి కట్టుబడుతున్నారని ప్రశంసించారు. తాను సీటు కోసం మూడు దఫాలుగా ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదని, అయినా ఎప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా బయటపడ్డ దాఖలాలు లేవని గుర్తుచేశారు. ప్రస్తుతం పార్టీ పదవులు రాని నాయకులు ఉంటే, వారికి తదుపరి అవకాశం వస్తుందని, ఈ విషయాన్ని అందరూ గమనించుకోవాలని సూచించారు. మన నాయకులు లోకేష్ ముందుగా కార్యకర్తల గురించే మాట్లాడతారని అన్నారు. గతంలో అయ్యన్నపాత్రుడును గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టే సమయంలో లోకేష్ తమ కుటుంబానికి భరోసా ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. గత ఎన్నికల్లో కష్టపడ్డ వారందరినీ సత్కరించుకోవాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కలిసి నెలకు ఒక్కసారైనా కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. ఇటీవల పార్టీలో చేరిన నాయకులను కలుపుకుని వెళ్లాలన్నారు. ఐదేళ్ల పాటు ఉంటూ వెన్నుపోటు పొడిచిన వారిని క్షమించే పరిస్థితి ఉండదని హెచ్చరించారు.

కార్యకర్తలకు అన్ని విధాల తమ కుటుంబ సభ్యులంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తనకు గత ఎన్నికల్లో ఇతర ప్రాంతంలో పోటీకి అవకాశం వస్తే సున్నితంగా తిరస్కరించానని, మన కార్యకర్తల మీద ఎవరైనా అన్యాయంగా దాడి చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం పీపీపీ పద్ధతికి నిర్ణయిస్తే, దాన్ని ప్రైవేటుకు ఇస్తున్నట్లు అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్ ఎమ్ సి అనుమతి లేకుండా మాకవరపాలెం వద్ద నిర్మాణం చేస్తున్న కాలేజీకి, రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన జీవోను చూపించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల నేపథ్యంలో నిర్మాణం ప్రారంభించి మొక్కుబడి అంతు చేశారని విమర్శించారు. కేవలం కార్యక్రమం కోసమే మెడికల్ కాలేజీపై ఆందోళన చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ్ పిలుపునిచ్చారు.

# సి ఐ ఐ సమ్మిట్‌లో జపాన్ పెట్టుబడులకు హరిత జెండా

- ఏపీ స్టీల్-ఫార్మా రంగాల్లో భాగస్వామ్యానికి ఆసక్తి వ్యక్తం చేసిన జపాన్ రాయబారి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 14 :** ఆంధ్రప్రదేశ్‌లో స్టీల్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి జపాన్‌కు చెందిన పారిశ్రామిక వర్గా లు గట్టి ఆసక్తి చూపుతున్నాయని భారత దేశంలో జపాన్ రాయబారి ఒనో కేయిచ్చి వెల్లడించారు. సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో భాగంగా శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును ఆయన మర్యాదపూ ర్వకంగా కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పరిశ్రమలకు లభ్య మయ్యే అవకాశాలపై ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మరియు రాయబారి విస్తృతంగా చర్చించారు. స్టీల్ రంగంలో పెట్టుబడులకు అనేక జపాన్ కంపెనీలు ముందుకు రావాలని ప్రభుత్వం ఆశిస్తున్నదని సీఎంకు రాయబారి వివరించారు. ఏపీని ఔషధ పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో జపాన్ సహకా రం కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు సూ చించారు. జపాన్ పని సంస్కృతి, నాణ్యత ప్రమాణాలు తనకు ఎప్పుడూ ఇష్టమని పేర్కొ న్నారు. ఈ సమ్మిట్‌కు 20కి పైగా జపాన్ సంస్థ లు హాజరుకావడం రాష్ట్ర అభివృద్ధికి మంచి సూచిక అని మంత్రి అన్నారు.

అమరావతి నిర్మాణ కార్యక్రమాల్లో జపాన్ సింగపూర్ నిపుణులను ఆహ్వానించిన విషయా న్ని సీఎం గుర్తుచేశారు. సిటీలో ఇప్పటికే అనేక జపాన్ కంపెనీలు విజయవంతంగా కార్యకలా పాలు నిర్వహిస్తున్నాయని రాయబారికి తెలిపారు.

# కాలం చెల్లిన కిరాణా సామాన్లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- వ్యాపారస్తులు కాలం చెల్లిన సామగ్రిలను విక్రయించ కూడదని మండల కేంద్రంలో మైక్ ద్వారా ప్రచారం
- కించాయిపుట్టు పంచాయతి సెక్రటరీ సింహాచలం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 14.**మండలం కేంద్రంలో గల కిరాణా దుకాణాల వ్యాపారస్తులు కాలం చెల్లిన పాల రొట్టెలు పెరుగు తదితర నిత్యవసర సరుకులు విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడితే సదరు వ్యాపారస్తులపై జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని పంచాయతీ కార్యదర్శి సింహాచలం శుక్రవారం మండల కేంద్రంలో మైక్ ద్వారా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన అమాయక ప్రజలకు కాలం చెల్లిన పెరుగు పాలు రొట్టె బిస్కెట్లు తదితర కిరాణా సామాగ్రిలు అమ్మి వారి యొక్క ఆరోగ్యాలతో చెలగాటమాడితే ఎంతటి వారికైనా సహించేది లేదని ఆయన అన్నారు. ఇప్పటికే పలు కిరాణా దుకాణాల్లో నాలుగు ఐదు రోజుల కాలం చెల్లిన పాలు పెరుగు రొట్టెలు బిస్కెట్లు అమ్ముకాలు నిర్వస్తున్న వ్యాపారాలు కొనసాగిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని మొదటిసారిగా క్షమించి విడిచి పెడుతున్నామని ఆయన అన్నారు. కిరాణా వ్యాపారస్తులు తీరు మార్చుకోకపోతే జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# జాతీయ పోటీల్లో కేజీహెచ్ విద్యార్థుల దుమ్మురేపు ప్రతిభ

ఘనాభినందనలు కేజీహెచ్ విద్యార్థులకు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 14 :** ఇటీవల పూరీ లో జరిగిన భారతీయ శిశు శస్త్ర చికిత్స వైద్య నిపుణుల జాతీయ సదస్సులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కింగ్ జార్జ్ ఆసుపత్రి శిశు శస్త్ర చికిత్స విభాగం విద్యార్థు లు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మెరిశారు.

క్విజ్ పోటీలో డా. దాతేడా శ్రీనివాస్ జాతీయ ప్రథమ స్థానం సాధించి విశేషమైన గౌరవం తీసుకువచ్చారు. అలాగే పరిశోధన పత్రాల విభాగంలో డా. సుషిత, డా. వంశీ సూర్య ఉద్దరా రెండు ప్రథమ, రెండు ద్వితీయ స్థానాలు సాధించి విభాగం ప్రతిష్టను మరింత ఎత్తుకు చేర్చారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కేజీహెచ్ సూపరిం టెండెంట్ డా. ఐ. వాణి, శిశు శస్త్ర చికిత్స విభాగాధిపతి డా. రాజేంద్ర ప్రసాద్, ప్రొఫెసర్ డా. భాస్కర్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్లు డా. శ్రీనివాస్, డా. అనంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. కళ్యాణ, డా. ప్రియాన్షు అభినందించారు. కేజీహెచ్ ప్రతినిధులు విద్యార్థుల విజయం ఆసుపత్రి వైద్య నైపుణ్యానికి, విద్యా ప్రమాణాలకు నిదర్శనం అని పేర్కొన్నారు.

# ప్రజా ఉద్యమంకు విపరీత స్పందన



**వాసుపల్లి విజయోత్సవ సభలో వ్యాఖ్యలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 14 :**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలోకి మార్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై జరిగిన "ప్రజా ఉద్యమం" ర్యాలీకి ఊహించని స్థాయిలో స్పందన లభించినట్లు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఆశీలమెట్టలో శుక్రవారం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ హాజరయ్యారు. ముందుగా వాసుపల్లిని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ సీనియర్లు సత్కరించారు.

ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలను బలహీనపరిచే పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ దక్షిణ నియోజకవర్గ ప్రజలు ఆగ్రహంతో ర్యాలీలో పాల్గొని తమ స్వరం వినిపించారని అన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా సంతకాలు చేసి పీపీపీ పథకానికి వ్యతిరేకంగా నిలిచారు. అది ప్రజా స్వాభిమానం గెలిచిన రోజు" అని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తోందని, అమలు కాని హామీలతో ప్రజలను మోసగిస్తోందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకునే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ప్రజలు దీనికి వ్యతిరేకంగా గళమెత్తడం ప్రారంభించారు" అని వ్యాఖ్యానించారు.

జగన్మోహన్ రెడ్డి నాయకత్వం ప్రజల మన్ననలు పొందిందని, 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ఒకేసారి ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని వాసుపల్లి పేర్కొన్నారు. "జగనన్న మార్క్ పాలనను తన ఖాతాలో వేసుకుని ప్రచార యాత్రలు చేస్తున్న చంద్రబాబు అసమర్థతను ప్రజలు గమనిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. సక్సెస్ మీట్‌లో దక్షిణ నియోజకవర్గ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ సీనియర్లు, భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు



**ధ్వజావిష్కరణతో ఘనంగా ప్రారంభం**

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 14:**72వ అఖిల భారత సహకార వారోత్సవాలు గురువారం కాకినాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా సహకార అధికారి బి. శ్రీనివాస రెడ్డి తమ కార్యాలయంలో ఏడు రంగుల సహకార పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సహకార శాఖ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, సహకార రంగ ప్రాధా న్యాన్ని, సమాజ అభివృద్ధిలో సహకార వ్యవస్థ పోషించే కీలక పాత్రను వివరించారు. తదుపరి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో తుమ్మల వీరస్వామి (బాబు) సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ రెండు కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి బి. శ్రీనివాస రెడ్డి, సహకార విద్యాధికారి ఆదిమూలం వెంకటేశ్వరరావు, కేంద్ర సహకార బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భారతదేశాన్ని ప్రపంచ స్థాయి ఆధునిక తయారీ

# గమ్యస్థానంగా మార్చే దిశగా కీలక చర్చలు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 14 :**సిఐఐ 30వ భాగస్వామ్య సదస్సు తొలి రోజు ప్లీనరీ సెషన్‌లో "భారతదేశం – ప్రపంచ స్థాయి ఆధునిక తయారీ కేంద్రంగా" అనే అంశంపై శుక్రవారం సాయంత్రం హాల్-5లో జరిగిన చర్చలో దేశీయ, అంతర్జాతీయ నిపు ణులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ. జీ. భరత్ మాట్లాడు తూ, బలమైన పారిశ్రామిక పునాదులు, అభివృ ద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలు, డిజిట ల్ టెక్నాలజీ పురోగతితో భారతదేశం ఆధునిక తయారీ రంగంలో ప్రపంచ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఇండస్ట్రీ 4.0, ఇన్నోవేషన్ ఆధారిత ఉత్పత్తి విధానాలను అనుసరించే దిశగా దేశం వేగంగా పురోగమిస్తోం దని తెలిపారు. ఈ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు ఎంతో దోహదపడుతోందని ఆయన పేర్కొన్నా రు. మెక్సికోలోని ఆగ్వాస్కాలియెంటెస్ రాష్ట్ర ఆర్థిక మంత్రి ఎసావ్ గార్జా డి వాగా మాట్లా డుతూ, భారతదేశంతో తమ దేశం మరింత బలమైన సహకారాన్ని కొనసాగించాలని కోరుకుంటోందని, త్వరలో ఇండియాతో ఒక ఎంఓయూ కుదుర్చుకునే సిద్ధతతో ఉన్నామని వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఏరోస్పేస్, పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లో భారతదేశం ప్రపంచ స్థాయి లో కీలక పాత్ర పోషించేందుకు అవసరమైన వ్యూహాలపై పలు నిపుణులు తమ సూచనలు పంచుకున్నారు. వారి మధ్య సత్య రామమూ ర్తి, చైర్మన్, పబ్లిక్ సెక్టార్ %ు% స్ట్రక్చర్డ్ ఫైనాన్స్, సుమిటోమో మిట్సుయి బ్యాంకింగ్ కార్పొరే షన్, సింగపూర్‌ఎడిత్ ఎన. నార్డ్‌మాన్, మేనేజింగ్ పార్ట్నర్, ఎన్ ఐ సిసిటి %ు% ఏసీజీ ఇంటర్నేషనల్, నెదర్లాండ్స్‌కన్ కింగ్నెట్, సీనియర్ అడ్వైజర్, మోనెమస్ ఏబి%ు% కెబ జీవో కన్సల్టెంట్స్, స్వీడన్‌డి.వి. గిరి, బోర్డ్ మెంబర్ %ు% ప్రెసిడెంట్, ఆక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ఈ సెషన్‌కు మోడరేటర్‌గా దిలీప్ సాహ్నీ, వైస్ చైర్మ న్, సిఐఐ నేషనల్ కమిటీ ఆన్ స్మార్ట్ మాన్యు ఫాక్చరింగ్ %ు% మేనేజింగ్ డైరెక్టర్, రాక్‌వెల్ ఆటోమేషన్ ఇండియా, వ్యవహరించారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ.

* విద్యార్థుల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తే క్షమించేది లేదు.
* ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 14 పెన్ పవర్.** మండలంలో టిక్కబాయ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను శుక్రవారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను పరిశీలించారు,క్రమశిక్షణతో చదువుకొని ప్రయోజకులు అవ్వాలని విద్యార్థులకు సూచించారు.వసతులు అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా మెను ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం తప్పనిసరిగా పెట్టాలని లేదంటే ఆ విషయంలో క్షమించేది లేదని,వారి పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని ఉపాధ్యాయులతో ఆమె అన్నారు.అలాగే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఆర్వో ప్లాంట్ ను మరియు మరుగుదొడ్లు ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్ పర్సన్ కడ్రక కళావతి,నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి,మండ సర్పంచ్ హైమావతి,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.ద

## కుయిలంగిలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

* జోలపుట్టు పంచాయతీ సర్పంచ్ దొర నీలకంఠం, ఎంపిటిసి బి కమల, వైసీపీ జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 14.** మండల పరిధిలో గల జోలపుట్టు పంచాయతీ, కుయిలంగి గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 5లక్షలతో 100మీటర్లు సి సి రోడ్డు నిర్మాణ పనులకుపంచాయతి సర్పంచ్ దొర నీలకంఠం, ఎంపీటీసీ బి కమల, వైఎస్ఆర్సీపీ జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ జగబంధు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిసిరోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా చైర్ పర్సన్ సుభద్ర దృష్టికి తీసుకుని వెళ్లగా స్పందించిన ఆమె కుయిలంగి గ్రామంలో 100 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని అన్నారు. సిసి రోడ్డు సౌకర్యం లేక గ్రామంలో వర్షాకాలంలో రాకపోకలకు బురదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని అన్నారు. జిల్లా పరిషత్ నిధులు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి అయితే గ్రామస్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని వారు తెలిపారు. దీంతో గ్రామస్తులు జిల్లా చైర్మన్ సుభద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు ఎస్ దశరథ్, వార్డ్ సభ్యులు బి బుద్ధ, గ్రామ నాయుడు ఎస్ సీతారాం, గ్రామస్తులు ఎస్ సోమ్రా, నూకరాజు, శ్యామ్, పైడి రాజు మహిళలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన గిరి పుత్రిక.






**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 14. పెన్ పవర్.** మండలంలో గల స్థానిక ఏపీఆర్.టి. డబ్ల్యూ(పిటిజి) బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రవళ్ళిక నవంబరులో జరగనున్న జాతీయ స్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యిందని కళాశాల ప్రధానోపాధ్యాయులు ఏ సత్యవతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ..తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో 12వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా సీనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి ప్రవళ్ళిక కాంశ్య పతాకం సాధించినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు.నవంబర్ 15 నుండి 19 వరకు ఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.పాఠశాల పేరును జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడం చాలా గొప్ప విషయం అన్నారు.

## తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన. టేబుల్ టెన్నిస్ ముగింపు







**విశాఖ పెన్ పవర్ నవంబర్ 14**

40వ అఖిల భారత పోస్టల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నవంబర్ 10 నుండి 14, 2025 వరకు విశాఖపట్నంలోని ఎం వి పి కాలనీ, %వా%3 స్పోర్ట్స్ అరేనాలో భవ్యంగా నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా 14 పోస్టల్ సర్కిళ్ల నుండి మొత్తం 129 మంది ఆటగాళ్లు ఉత్సాహభరితంగా ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు.

టోర్నమెంట్ ముగింపు వేడుక ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ మిస్ బి.పి. శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై వేడుకను శోభాయమానం చేశారు. వాల్తేరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రా గెస్ట్ ఆఫ్ హానర్, అర్జున అవార్డు గ్రహీత (బాక్సింగ్) శ్రీ సీరా జయరాం ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. విశాఖపట్నం రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ వి.ఎస్. జయశంకర్ , కర్నూలు రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డాక్టర్ వెన్నం ఉపేందర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ముఖ్య అతిథి మిస్ బి.పి. శ్రీదేవి , "ఈ రోజు ఇక్కడ ఉన్న ప్రతీ ఒక్కరూ విజేతలో గెలుపు-ఓటములు లేవు, అందరూ చాంపియన్ల' అని పేర్కొన్నారు.

సమావేశాన్ని ఉద్దేశించి గెస్ట్ ఆన్ హానర్ శ్రీ లలిత్ బోహ్రా అందరి క్రీడాకారులను అభినందించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన విశాఖపట్నం రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ వి.ఎస్. జయశంకర్ , పాల్గొన్న క్రీడాకారులను అభినందించి, టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించినందుకు ఆటగాళ్లకు మరియు నిర్వాహకులకు దన్యవాదాలు తెలిపారు.

సమావేశాన్ని ఉద్దేశించి కర్నూలు రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డాక్టర్ వెన్నం ఉపేందర్ , అద్భుతమైన క్రీడాకారుల మధ్య జరిగిన ఉన్నత స్థాయి ఫైనల్ మ్యాచ్లను ప్రశంసించారు.

సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన అర్జున అవార్డు గ్రహీత (బాక్సింగ్) శ్రీ సీరా జయరాం అన్ని క్రీడాకారులు, అంపైర్లు, కమిటీ సభ్యులను అభినందించి, క్రీడాకారులు తమ ప్రతిభను కొనసాగిస్తూ దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని సూచించారు.

విభాగం

మహిళల జట్టు విజేతలు( వెస్ట్ బెంగాల్)

పురుషుల జట్టు విజేతలు(తెలంగాణ)

పురుషుల సింగిల్స్(ఆకాష్ నాథ్ వెస్ట్ బెంగాల్)

మహిళల సింగిల్స్(పౌలామి దాస్ వెస్ట్ బెంగాల్)

రన్నర్జి

పవన్ కుమార్ (తెలంగాణ)

అభినయ రమేష్ (తమిళనాడు)

## ఎంఎస్ఎంఈలకు ఆంధ్రప్రదేశ్ స్వర్ణయుగం

పెట్టుబడులకు ఏపీ ప్రపంచ గమ్యం:మంత్రి కొండపల్లి శ్రీనివాస్







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 14** :ఆంధ్రప్రదేశ్‌ను సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈలు) ప్రధాన కేంద్రంగా నిర్మించడానికి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు 2025లో 'తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతికత మరియు ఆవిష్కరణలతో ఎంఎస్ఎంఈల స్థిరవృద్ధి' అంశంపై ఆయన ముఖ్యోపన్యాసం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన పారిశ్రామిక విధానాల వల్ల "ఒక్క నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్", ప్రాంతాల ఆధారంగా ప్రత్యేక పారిశ్రామిక సముదాయాల ఏర్పాటు వంటి చర్యలతో ఎంఎస్ఎంఈల అభివృద్ధికి అపార అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.

రక్షణ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఔషధ తయారీ, పెట్రో రసాయనాలు, ఉక్కు వంటి రంగాల్లో ప్రత్యేక సముదాయాలు ఏర్పాటు చేశామని, ఒక్కో ప్రాంతానికి ఒక ప్రధాన రంగాన్ని కేటాయించడం ద్వారా అనుబంధ ఎంఎస్ఎంఈల ఎదుగుదలకు మార్గం సుగమమవుతుందని వివరించారు.

పరిశ్రమలు%-%విశ్వవిద్యాలయాల అనుసంధానం, రతన్ టాటా ఆవిష్కరణ కేంద్రం ద్వారా మేధో సంపత్తి హక్కుల విలువ పెంపు, ఎంఎస్ఎంఈ కార్యకలాపాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం వంటి సంస్కరణలు రాష్ట్రాన్ని ముందంజలో నిలబెట్టాయన్నారు. శాతవాహనుల కాలం నుంచే ఆంధ్రులు ప్రపంచవ్యాప్తంగా వ్యాపారం చేసినవారు. ఇప్పుడు మళ్లీ ప్రపంచం కోసం ఉత్పత్తులు తయారుచేసే సమయం వచ్చింది" అని మంత్రి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈలకు సాంకేతిక సహకారం అందించేందుకు సీఐఐ అభివృద్ధి చేసిన డీఎక్స్ ఎడ్జ్ వేదికను ఆయన ఆవిష్కరించారు.

## సెల్లుంపుట్టు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

పాఠశాల చిన్నారులకు భాగ్యవతి సేవ సంఘం సభ్యురాలు పూర్ణిమ బహుమతులు పంపిణీ.







**ముంచంగి పుట్టు, పెన్ పవర్, నవంబర్ 14.** మండలంలో గల సెల్లుంపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఏం ధర్మారావు, ఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో చిన్నారుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో, పిల్లల కేరింతలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. అనంతరం భాగ్యవతి సేవా సంఘం తరపున బొరగం పూర్ణిమ పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లల సంస్కృతిక నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులు సభను నిర్వహణ బాధ్యతను తీసుకున్నారు. పిల్లలు బాలల దినోత్సవం గూర్చి క్లుప్తంగా మాట్లాడారు. పిల్లల ప్రతిభలను గమనించిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు చాచా నెహ్రు కొరకు పలువూరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాష విద్యా వాలంటరీ మోహన్, పాఠశాల సిబ్బంది రుకున, దోన, పార్వతి, రాములు పాఠశాల ఉపాధ్యాయులు కనకరాజు, చోటా ముఖిపుట్టు ఉపాధ్యాయిని దమయంతి, మీ గిరిజన అబ్బాయి యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు బొరగం పూర్ణారావు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

**సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14**



ఖరీఫ్ 2025-2026 సీజన్‌లో తూర్పుగోదావరి జిల్లాలో వరి సేకరణ అంచనా 4 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించినట్లు సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్ శుక్రవారం తెలిపారు. జిల్లాలో ఈనెల 14నాటికి 5,890 ధాన్యం కొనుగోలు కూపన్లు పంపిణి చేయగా, 16 మండలాల్లో ఏర్పాటు చేసిన 122 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3,695 మంది రైతుల నుంచి 27,616.360 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించరని పేర్కొన్నారు. రైతులకు చెల్లింపుల్లో ప్రభుత్వం తీసుకున్న పారదర్శక చర్యలతో, కొనుగోలు చేసిన 48 గంటలలోపే 3,191 మంది రైతులకు రూ. 56.84 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు.రైతులు తమ ధాన్యాన్ని 17శాతం తేమ స్థాయికి ఆరబెట్టుకొని కేంద్రాలకు తెచ్చుకోవాలని సూచించారు. జిల్లాకు అవసరమైన గోనెసంచులను మొత్తం 212 ఆర్ బి కె ల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం కామన్ రకానికి కి రూ. 2,389, గ్రేడ్%-%ఏ రకానికి రూ. 2,369 చొప్పున చెల్లింపులు జరుగుతాయని పేర్కొన్నారు. , గోనెసంచుల వినియోగానికి ఒక్కింటికి రూ. 4.74, హమాలీకి ప్రతి క్వింటాకు రూ. 22ను ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చినట్లు తెలియజేశారు. ధాన్యం కొనుగోలు సంబంధిత సందేహాలు, ఫిర్యాదుల కోసం కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు పని చేసే కంట్రోల్ రూమ్ నంబర్: 8309487151 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం వెంటనే ప్రకటించాలి






## సీఎం చంద్రబాబు హామీ నెరవేర్చాలని ఆదివాసి జేఏసీ డిమాండ్

**చింతూరు, పెన్ పవర్, నవంబర్ 14:** ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాపి ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ఆరో రోజు చింతూరు డివిజన్‌లో విజయవంతంగా ముగిసింది. చింతూరు మండల కేంద్రంలో జరిగిన సభ అనంతరం ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సత్యాగ్రహ యాత్ర రథసారథి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ అల్లూరి సీతారామరాజు జిల్లా చైర్మన్ రామారావు దొర మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. భారీ పరీక్ష పేరుతో ఆదివాసీలను మోసం చేసిన తరువాత ఇప్పుడు మరో పరీక్షకు సిద్ధమవుతుండగా, ఆదివాసీల హక్కులు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. మా ఉద్యోగాలను అపహరించిన వెలివాసి ఉపాధ్యాయులే మా బడిలో మా పిల్లలకు బోధించడం పెద్ద అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చేవరకు మా పోరాటం ఆగదని హెచ్చరించిన రామారావు దొర, డిసెంబర్ నెల నుండి ఏజెన్సీ విద్యాసంస్థలను పూర్తిగా మూసివేసి వెలివాసి ఉపాధ్యాయులు తిరిగి వెళ్ళాలి అనే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఆదివాసీల న్యాయహక్కులు సాధించే వరకు ఈ సత్యాగ్రహ యాత్ర నిరవధికంగా కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక ఏజెన్సీ జిల్లా ఏర్పాటు చేయాలన్న హామీ ఇప్పటికీ నెరవేరలేదని, పోలవరం ప్రాజెక్టు బాధితులకు పూర్తి న్యాయం చేసిన తరువాతే పనులు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. భూమిలేని ప్రతి బాధిత కుటుంబానికి ఒక ఎకరం చొప్పున భూమి, అలాగే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. భారీ పరీక్ష ద్వారా నియమితులైన వెలివాసి ఉపాధ్యాయులను ఏజెన్సీ నుంచి తొలగించి, స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని స్పష్టం చేశారు. చింతూరు డివిజన్‌లో ముగిసిన ఈ ఆదివాసి సత్యాగ్రహ యాత్ర రానున్న రోజుల్లో రంపచోడవరం డివిజన్‌లో కొనసాగనుంది. ఈ యాత్ర ఉత్తరాంధ్ర ప్రాంతం చేరుకునేలోపు ప్రభుత్వం ఆదివాసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిందేనని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ జాతీయ నాయకులు మడివి నెహ్రూ, డివిజన్ చైర్మన్ జల్లి నరేష్, ఉపాధ్యక్షులు వెటకాని మల్లయ్య, కారం సాయి, మడివి రాజు, ముర్ల కనకరెడ్డి, పాయం లక్ష్మణ్, సర్పంచ్‌లు పాయం చంద్రయ్య, బి. సుభాలక్ష్మి, రవ్వ భద్రమ్మ, చింతూరు మండల జేఏసీ అధ్యక్షుడు పొడియం రామకృష్ణ, మాజీ ప్రజాప్రతినిధులు, యువ ఆదివాసి నిరుద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం






**కాకినాడ, పెన్ పవర్ నవంబర్ 14:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా గౌరవ అతిథిగా హాజరయ్యారు. బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభ వేడుకలు జ్యోతి ప్రజ్వలనతో మొదలై, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ కలెక్టర్ మనీషా మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే పుస్తకాలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, పాఠ్యపుస్తకాలతో పాటు లోకజ్ఞానం పెంచే పుస్తకాలు చదవాలన్నారు. ఏ విజ్ఞానం కావాలన్నా గ్రంథాలయంలో లభిస్తుందని, పుస్తక పఠనం భవిష్యత్ నిర్మాణానికి పునాది అవుతుందన్నారు. మార్కెట్ కమిటీ అధ్యక్షులు బచ్చు శేఖర్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞానంతో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సూచించారు. కాకినాడ నగర టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమానికి అయ్యంకి వెంకటరమణయ్య నాంది పలికారని, పాతూరి నాగభూషణం ఐదు దశాబ్దాలపాటు ఉద్యమాన్ని ముందుకు నడిపారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో గ్రంథాలయాలు కీలక కేంద్రాలుగా పనిచేశాయన్నారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి కె.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, సాహిత్యం, చరిత్ర, ఆరోగ్యం వంటి విభాగాలకు సంబంధించిన పుస్తకాలు గ్రంథాలయాల్లో విస్తృతంగా లభిస్తాయని, విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ఏసి) ఆర్.చి. వెంకటరావు మాట్లాడుతూ నవంబర్ 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు అన్ని శాఖ గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్నామని, విద్యార్థుల కోసం వివిధ పోటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ పోటీల్లో పాల్గొని సందర్శకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్‌ఛార్జ్ కె. కిషోర్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం. శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది ఎ.వి.ఎస్. నాగేంద్రకుమార్, ఎన్.వి.ఎస్. ఫణీంద్రకుమార్, టి. వీర్రాజు, జి. దుర్గా ప్రసాద్, వి. అరుణ, కార్యాలయ సిబ్బంది ఎస్. రాజు, టి. సాయి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ ప్రతిష్ట, ఆస్తులను పరిరక్షించాలి

ధ్వజస్తంభం , ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసే దాతలకు అభినందనలు

ఘనంగా శ్రీ ఉమా మార్కండేయ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14**

చోళ రాజుల కాలం నుంచి తరతరాలుగా ప్రతిష్టాత్మకమైన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమా మార్కండేయ స్వామి ఆలయం ప్రతిష్టను, సనాతన ధర్మాన్ని కాపాడుతూ , భక్తులకు ఆధ్యాత్మిక భావనతో సేవలు అందించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు)అన్నారు. శ్రీ ఉమా మార్కండేయ స్వామి ఆలయానికి నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఆలయం వద్ద శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కార్పొరేటర్ వర్రీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాలకమండలి కమిటీని అభినందించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ, నగర చరిత్రలో మొట్టమొదటిసారిగా నగరంలో అంతర్భాగమైన రాజస్థానీలకు చెందిన వ్యక్తికి (జైనులు, మార్వాడీలు ) ఆలయ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం దేవుని ముందు అందరూ సమానులేనని మరోసారి నిరుపితమైందన్నారు. నగరంలోని అన్ని దేవాదాయ కమిటీలను సామాజిక వర్గాలని సమన్వయం చేసుకొని కూటమి పార్టీల ఐక్యతకు నిదర్శనంగా నియామకాలు చేపడుతున్నామని అన్నారు. రాజస్థానీ జైనులు ఎక్కడికి వెళ్ళిన రాజమండ్రి నగరాన్ని మాతృభూమి భావిస్తారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆనాటి పాలకమండలి సభ్యులు ఎన్నో తప్పులు చేశారని, వారికి ఆ మహాదేవుడే తగిన శిక్ష విధించారని అన్నారు. సనాతన ధర్మం పరిరక్షిస్తూ, ఆధ్యాత్మిక భావంతో, భక్తులకు సేవలు అందించడం బాధ్యతగా భావించాలని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన మదన్ సింగ్ పురోహిత్ కు ఆ మహాదేవుడే పదవిని అందించినట్లుగా భావించాలన్నారు. ధ్వజ స్తంభానికి అవసరమైన 58 అడుగుల చెట్టు కాండం త్వరలో నగరానికి వస్తుందని, భారీ ఎత్తున ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమం చేపడతామన్నారు. గత పాలకుల తప్పిదాలకు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఆలయానికి నూతన కమిటీ చైర్మన్ గా నియమితులైన మదన్ సింగ్ పురోహిత్ మాట్లాడుతూ, ఆ మహాదేవుడు తమ కుటుంబ ఇవేల్పని, ప్రతిష్టాత్మక ఆలయానికి చైర్మన్ గా నియమితులు కావడం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు. ప్రజాప్రతినిధుల, అధికారుల, దాతల , పాలకమండలి సహకారంతో ఆలయం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన నగర అధ్యక్షులు వై శ్రీనివాసు, జనసేన జిల్లా పార్టీ కన్వీనర్ అత్తి సత్యనారాయణ , ఉప్పులూరి జానకి రామయ్య కిలపర్తి శ్రీనివాసు, కాశీ నవీన్ కుమార్, శ్రీనివాసు తెలుగుదేశం నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, తదితరులు ప్రసంగిస్తూ నూతన కమిటీ ఆలయం అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సత్యనారాయణ, రూప్ సింగ్, దీపిక, రవి ,పద్మావతి, బి గౌతమి, నీలకంఠ శర్మ, పి నాగేశ్వరావు, పుచ్చల లీలావతి పాలకమండలి సభ్యులను అభినందించారు. అనంతరం కూటమీ పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు మిత్రులు, శ్రేయోభిలాషులు నూతన కమిటీ పూలమాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు

# జాతీయ రహదారిపై బోల్తా పడ్డ లారీ



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 14.** జాతీయ రహదారిపై గోపాలపురం మినీ బైపాస్ లో గురువారం రాత్రి పంచదార లారీ బోల్తా పడింది. హైదరాబాదు నుండి పంచదార లోడుతో శ్రీకాకుళం వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఒక్కసారిగా బ్రేక్ కొట్టడంతో ఈ ప్రమాదము జరిగిందని, డ్రైవర్ని స్థానికులు బయటికి తీయడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయిందని స్థానికంగా ఉన్నవారు చెబుతున్నారు.

## ఘనంగా అబ్దుల్,కలాంపాఠశాలోబాలల దినోత్సవం

- అబ్దుల్,కలాం పాఠశాలకరస్పాండెంట్,ఎం.డి.సాదత్,
- ప్రిన్సిపాల్,మాదిరెడ్డి రామలక్ష్మి,ఉపాధ్యాయులు





**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.14**

మండలంలోని వి.ఆర్.పురంఅబ్దుల్,కలాంపాఠశాల ప్రాంగణంలోశుక్రవారంఅబ్దుల్,కలాంపాఠశాల కరస్పాం డెంట్,ఎం.డి.సాదత్,పాఠశాలసిబ్బంది.ఆధ్వర్యంలోజవహర్,లాల్,నెహ్రూచిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,బాలల దినోత్సవంవేడుకలను ఘనంగా నిర్వహించడంజరిగింది.బాలబాలికలతల్లి దండ్రులుబాలబాలికలను నెహ్రూవేషదారణలోఅలంకరణచేసి,అబ్దుల్,కలాంపాఠశాలకుపంపించారు.ఈసందర్భంగా అబ్దుల్,కలాంపాఠశాలకరస్పాండెంట్,యం.డి. సాదత్,మాట్లాడుతూ భారతతొలి ప్రధానిపండిట్, జవహర్‌లాల్ నెహ్రూ,సంస్కరణలతోదేశ విద్యవ్యవస్థ కుపునాదివేసిన స్వాతంత్ర్య సమరయోధుడుఅని కొనియాడారు.జవహర్ లాల్,నెహ్రూకు విద్యార్థులు అంటేచాలాఇష్టం అందుకేఆయన పుట్టినరోజును మన దేశంలోచిల్డ్రన్,డే,గాజరుపుకుంటారని,సమయం ఉన్న ప్పుడల్లాపిల్లలతో గడపడానికి జవహర్‌లాల్,నెహ్రూ, ప్రాధాన్యతఇచ్చేవారని,నెహ్రూపుట్టినరోజునుకూడా పిల్లలతోకలిసి చేసుకునేవారని,పిల్లలుఅందరూ కూడా జవహర్,లాల్ నెహ్రూ,ను చాచాఅనికూడా పిలిచే వారని,పిల్లలపై ఉన్నఅపారమైన ప్రేమతోనెహ్రూ పుట్టినరోజును బాలలదినోత్సవంగా ప్రకటించారని, జవహర్‌లాల్,నెహ్రూపుట్టినరోజునుఈరోజుమనం జరుపుకుంటున్నామని,నేటిబాలలే,రేపటిపౌరులు అనికొనియాడారు.ఈకార్యక్రమంలోపాశాల ప్రిన్సిపాల్, మాదిరెడ్డిరామలక్ష్మి,ఉపాధ్యాయులురమ్య,లహరి,మీనా కుమారి,అశ్విని,సుధారాణి,దుర్గా భవాని,విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఐక్యతకు వన సమారాధనలు





**అంబాజీపేట: పెన్ పవర్, నవంబర్ 14:** గ్రామీణా ప్రాంతాలలో గ్రామస్తులు అందరూ కలిసి గతంలో కార్తీక వన సమారాధనలు నిర్వహించు కొనేవారని నేడు అందరూ రాజకీయాలాకు అతీతంగా వన సమారాధన లు నిర్వహించుకోవాలని అంబాజీపేట తో నాకు 40లుగా అనుబంధం ఉందని ఈ కార్యక్రమం లో పాల్గొనటం సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. స్థానిక కొర్లపాటివారి పాలెంలో శుక్రవారం జరిగిన కాపు కార్తిక వన సమారాధన లో కార్యక్రమంలో త్రిమూర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానంద రావు లు పాల్గొని మాట్లాడుతూ, కార్తీక మాసాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించడం ప్రతి ఒక్కరి జీవనంలో పవిత్రతను తీసుకువస్తుందని పేర్కొన్నారు. సమూహంగా కలిసి వన సమారాధనలో పాల్గొనడం ఎంతో శ్రేయస్కరమని, ఈ అన్న సమారాధనలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇంజినీరింగ్ చదువుతున్న నిరుపేద కాపు విద్యార్థికి ఎన్నారై కృష్ణ కుమార్ అందించేసారు. అంతకముందు కార్తీక దామోదర పూజ నిర్వహించారు. అనంతరం ఇటీవల రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ గా అంబటి భూలక్ష్మి, అంబాజీపేట సొసైటీ అధ్యక్షులు గా నియమితులైన అరిగెల సూరిబాబు, ఏఎమ్ సి వైస్ చైర్మన్‌గా కొర్లపాటి వెంకటేశ్వరరావు లను కాపు నాయకులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కల్వకొలను తాతాజీ, నల్లా పవన్, ఆర్డీ ఎస్ ప్రసాద్, అడబాల తాతకాపు,

వంటెద్దు వెంకన్నాయుడు, జక్కంపూడి వాసు, కొమ్ముల రాము, చిన్నా, కొర్లపాటి గోపి, సుంకర బాలాజీ, మైపాల తాతాజీ, రవణం రాము, మేడిది శ్రీ ను, పత్తి దత్తుడు, సూదాబత్తుల రాము, సూదాబత్తుల రవి, నల్లా నాగమౌళి, సూదా నూకల గౌరీస్, అరిగెల కళ్యాణ్, రవణం విజయ్, కాపు నాయకులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారం కలకలం



**ఒంగోలు, నవంబర్ 14, పెన్ పవర్:** ప్రకాశం జిల్లా డోర్నాల మండల ప్రజలను పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. గండి చెరువు వద్దకు మేతకు వెళ్లిన రెండు ఆవులను పులి చంపేసిందని స్థానికులు చెప్తున్నారు. దీంతో భయంతో వణికిపోతున్నారు. గతంలోనూ ఈ ప్రాంతంలో పెద్దపులి కదలికలు నమోదయ్యాయి. స్థానికుల సమాచారంతో అటవీ శాఖ అధికారులు అక్కడకు చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించిన అధికారులు.. అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు సూచించారు.ప్రకాశం జిల్లాలో మరోసారి పెద్దపులి సంచారం కలకలం రేపింది. డోర్నాల మండలం బొమ్మలాపురం గ్రామంలో పెద్దపులి తిరుగుతోందన్న వార్తలు స్థానికులను భయపెడుతున్నాయి. గండిచెరువు సమీపంలో మేతకు వెళ్లిన రెండు ఆవులపై దాడి చేసి చంపేయటంతో స్థానికులు మరింత వణికిపోతున్నారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు.. అక్కడి పరిస్థితిని పరిశీలించారు. పెద్దపులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మరోవైపు ఈ ప్రాంతంలో గతంలోనూ పెద్దపులి సంచరం కలకలం రేపింది. అయితే అటవీ ప్రాంతం కావటంతో ఇక్కడ పులులు సంచరిస్తూ ఉంటాయని అధికారులు చెప్తున్నారు.మరోవైపు ఏపీ విషయానికి వస్తే పులుల సంచారం ఎక్కువగా నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ ప్రాంతంతో పాటుగా, పాపికొండలు వంటి అటవీ ప్రాంతాలలో ఉంది. అలాగే నల్లమల అటవీ ప్రాంతంతో పాటుగా, పల్నాడు, నంద్యాల, కాకినాడ, తూర్పు గోదావరి, అనంతపురం జిల్లాలలో పులుల సంచారం వార్తలు అప్పుడప్పుడూ వస్తూ ఉంటాయి. అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి కూడా అప్పుడప్పుడూ పులులు ఆంధ్రప్రదేశ్‌లోని అటవీ ప్రాంతాలకు వలస వస్తుంటాయి. పులుల సంచారం వార్తలు వచ్చినప్పుడు స్థానికులు భయాందోళనకు గురవుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో పులుల సంచారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలా వ్యవహరించాలనే దానిపై అటవీ శాఖ అధికారులు వారికి అవగాహన కల్పిస్తుంటారు.

# ఎమ్మెల్యేల పంచాయితీలకు బాధ్యులెవరు

**విజయవాడ, నవంబర్ 14, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు పదే పదే ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఎమ్మెల్యేలు సివిల్ తగాదాల్లో తలదూర్చడాన్ని తప్పుపడుతున్నారు. ఇలా కూటమిలోని ప్రధాన పార్టీలకు చెందిన పెద్దలే పార్టీ గాడి తప్పినట్లు ఒప్పుకున్నట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అయితే పక్కదారి పడుతున్న ఎమ్మెల్యేలను సెట్ చేయడానికే చంద్రబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఈ వ్యాఖ్యలు చేస్తుండ వచ్చు. ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత వస్తే ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ ఎన్నికల్లో పనిచేయదు. ఖచ్చితంగా అది ప్రభుత్వంపైనే ప్రభావం చూపుతుంది. ఈ విషయం చంద్రబాబుకు తెలియంది కాదు. ఎమ్మెల్యేలు పనితీరు ఎంత ముఖ్యమో.. ప్రభుత్వంలో ఉన్న ముఖ్యుల పనితీరు కూడా అంతే ముఖ్యమన్నది మాత్రం గుర్తుంచుకోవాలి. ఇప్పటికే ఎన్నికలు జరిగి రెండేళ్లు దాటి పోయింది. ఇప్పుడు కూడా ప్రతిదీ గత ప్రభుత్వంపై నెపాన్ని మోపి కాలం గడిపేద్దామంటే కుదరని పని. అదే సమయంలో మంచి పనులు అంటే.. ఏంటి? వంద మందిలో పది మందికి మంచి జరిగితే తొంభయి మందికి అది వ్యతిరేకమవుతుంది. గత వైసీపీ ప్రభుత్వం కూడా సంక్షేమాన్ని విస్తృతంగా చేసినా పదకొండు సీట్లకే పరిమితమవ్వడానికి ప్రధాన కారణం మెజారిటీ ప్రజలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు దక్కకపోవడంతో పాటు సమస్యలు పరిష్కారం కాకుండా ఉండటమేనన్నది వేరే చెప్పాల్సిన పనిలేదు.. తాము సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో తీసుకెళుతున్నామని చెబుతున్నప్పటికీ రహదారులు బాగుంటేనే ఫీల్ గుడ్ కొంత వరకైనా వస్తుంది. అలాగే ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో రైతులు సంతోషంగా ఉంటేనే వారు మళ్లీ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతారు. అలాగే నిరుద్యోగులు, మహిళల విషయంలోనూ అదే జరుగుతుంది. అందుకని సంక్షేమ పథకాలను కొందరికే ఇచ్చి తాము బాగా చేస్తున్నామని జబ్బలు చరుచుకుంటూ, ఎమ్మెల్యేల పనితీరును తప్పుపడుతూ కూర్చుంటే చివరకు పుట్టి మునిగేది ఖాయమన్నది గతంలో అనేక ఎన్నికల ఫలితాలు చాటి చెప్పాయి. ఎమ్మెల్యేలు సక్రమంగా చేసినా పక్క వాడికి అందిన పథకం తమకు దక్కకపోతే ఖచ్చితంగా వ్యతిరేకత వస్తుంది. అది ముఖ్య నేతలు గమనించాలని కిందిస్థాయి నేతలు కోరుతున్నారు. అలాగే కార్యకర్తలు కూడా పార్టీ నిలదొక్కుకోవడానికి, ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడానికి కీలకమని గుర్తించాల్సి ఉంటుంది.

# అడ్డంగా బుక్కైన పెద్దిరెడ్డి...



**తిరుపతి, నవంబర్ 14, పెన్ పవర్:** :వైసీపీలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కీలకనేత. ఆయన ఒక రకంగా చెప్పాలంటే.. జగన్ తర్వాత ఆయన మాత్రమేనని అంటారంతా. ఎందుకంటే జగన్ కు అంతా తానే అయి వ్యవహరించేది కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమేనంటారు. అలాంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై ఎప్పటి నుంచో కూటమి ప్రభుత్వం ఒక కన్నేసి ఉంచింది. ఇదివరకే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని స్పెషల్ ఇన్విస్టిగేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. దాదాపు 70 రోజులకు పైగానే రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మిథున్ రెడ్డి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో అందరూ ఓడిపోయినా పెద్దిరెడ్డి కుటుంబం మాత్రం ఓటమి చవి చూడలేదు. పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యుడిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విజయం సాధించారు. చిత్తూరు జిల్లాలో ఈ రెండు మాత్రమే వైసీపీకి దక్కాయి. పార్లమెంటు నియోజకవర్గాల్లో వచ్చిన మూడు స్థానాల్లో ఒకటి కడప, మరొకటి అరకు, ఇంకొకటి రాజంపేట మాత్రమే. అలా పాతుకుపోయిన పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా వేళ్లతో సహా పెకిలించడానికి ప్రయత్నాలు మొదలయినట్లే కనిపిస్తుంది. అటవీ భూముల ఆక్రమణ విషయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడ్డంగా బుక్కయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటవీ భూముల చట్ట ప్రకారం శిక్షలు కూడా భారీగా పడే అవకాశాలుంటాయని న్యాయనిపుణులు చెబుతున్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మధ్య వైరం ఈ నాటిది కాదు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఇద్దరూ చదువుకునే రోజులలో తలెత్తిన వైరం నేటికీ రాజకీయంగా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూముల విషయంలో చిక్కుల్లో పడినట్లేనని అంటున్నారు. అందులోనూ ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖను పర్యవేక్షిస్తున్న పవన్ కల్యాణ్ బయటపెట్టిన వీడియోతో దాదాపు 74 ఎకరాల అటవీ భూములను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఆక్రమించుకుందన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఆయనకు కష్టాలు మొదలయినట్లేనని అంటున్నారు. అందుకోసమే పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చిత్తూరు జిల్లా పర్యటనకు వెళ్లినట్లు కూడా వైసీపీ నేతలు అనుమానిస్తున్నారు. హెలికాప్టర్ లో వెళ్లి వీడియోను చిత్రీకరించడం కూడా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇరికించడానికేనన్న అభిప్రాయం వైసీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే పెద్దాయన పెద్దిరెడ్డి రెడీ అవ్వాల్సిందే అన్నట్లుంది పరిస్థితి.

# తెరుచుకున్న డాక్‌యార్డ్ బ్రిడ్జి

**విశాఖపట్టణం, నవంబర్ 14, పెన్ పవర్:**
విశాఖపట్నం ఇండస్ట్రియల్ ఏరియా వాసులకు శుభవార్త. 15 నెలల తర్వాత డాక్‌యార్డ్ బ్రిడ్జి తెరుచుకుంది. భారీ వాహనాలు మినహా అన్ని వాహనాలకు అనుమతి లభించింది. దీనితో ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించే ఇబ్బందులు తొలగిపోయాయి. రూ.30 కోట్లతో నిర్మించిన ఈ వంతెన, సముద్రంపై 330 మీటర్ల పొడవుతో, ప్రత్యేక పెయింట్లతో సురక్షితంగా ఉంది. ఇటీవల బ్రిడ్జిపై ట్రయల్ రన్ కూడా నిర్వహించారు.. అనంతరం వాహనాలను అనుమతిస్తున్నారు.విశాఖపట్నంలో ఇండస్ట్రియల్ ఏరియా వాసులకు శుభవార్త. వంతెన నిర్మాణం కారణంగా 15 నెలలుగా మూసివేసిన మార్గం ఇవాళ తెరుచుకుంది. డాక్‌యార్డ్ బ్రిడ్జిపై పోర్టు అధికారులు అన్ని రకాల వాహనాలకు (భారీ వాహనాలు మినహా) అనుమతి ఇచ్చారు. ఈ వంతెన మూసివేత వల్ల పారిశ్రామిక ప్రాంతాల్లోని ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాల్సి రావడం వల్ల సమయం, డబ్బు వృధా అయ్యేవి. ఇప్పుడు రహదారి తెరుచుకోవడంతో ఈ సమస్యలు తొలగిపోనున్నాయి. అయితే భారీ వాహనాలకు మాత్రం అనుమతి లేదు. మిగిలిన అన్ని రకాల వాహనాలు ఈ మార్గాన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ నిర్ణయం వల్ల స్థానిక ప్రజల ప్రయాణం సులభతరం అవుతుంది.సుమారు 15 నెలల పాటు ఈ రోడ్డు మూసివేయగా.. వంతెన నిర్మాణ పనులు పూర్తవడంతోనే దీనిని తిరిగి ప్రారంభించారు. నేవల్ డాక్‌యార్డ్ వంతెనపై మంగళవారం రాత్రి 9.30 గంటల నుంచి ద్విచక్ర వాహనాలు, కార్ల రాకపోకలను ప్రయోగాత్మకంగా అనుమతించారు. ఈ వంతెన మరమ్మతుల కారణంగా గత ఏడాది ఆగస్టు 1 నుంచి వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ఇది గాజువాక, సింధియా, పారిశ్రామిక ప్రాంతాలతో పాటు నగరానికి అనుసంధానమయ్యే ముఖ్యమైన మార్గం. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఈ వంతెనపై రాకపోకలు సాగిస్తాయి. వంతెన ప్రారంభోత్సవం పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ప్రారంభమైంది.

ఈ బ్రిడ్జిని పనుల్ని విశాఖపట్నం పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు.. ఈ క్రమంలో బ్రిడ్జిపై లోడ్ టెస్ట్ ప్రక్రియను మూడు రోజుల పాటూ నిర్వహించారు. అనంతరం పెయింటింగ్ పనులు పూర్తి చేసి మంగళవారం రాత్రి ట్రయల్ రన్ నిర్వహించి బుధవారం అందుబాటులోకి తెచ్చారు. నేటి నుంచి పూర్తిస్థాయిలో ప్రయాణాలకు అనుమతిస్తున్నారు.ఆగస్టు 1, 2024న వంతెనను మూసివేశారు. ఈ వంతెన నిర్మాణం కోసం ఆగస్టు 1, 2024 నుంచి పనులు మొదలయ్యాయి. తొమ్మిది నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా, అనుకోని అడ్డంకుల వల్ల ఆలస్యం జరిగింది. ఈ ప్రాజెక్టుకు రూ.30 కోట్ల ఖర్చు అయింది. గుజరాత్‌కు చెందిన హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్ట్స్ అనే సంస్థ ఈ నిర్మాణాన్ని పూర్తి చేసింది. వంతెన ప్రారంభానికి ముందు, ఈ నెల 10, 11 తేదీలలో నిపుణులు వంతెనపై లోడింగ్ ట్రయల్ రన్ నిర్వహించారు. వంతెన పటిష్టంగా ఉందని నిర్ధారించుకున్నాకే, ప్రారంభానికి అనుమతి ఇచ్చారు. ఈ పరీక్షల ఫలితాల ఆధారంగా, పోర్టు అధికారులు బుధవారం వంతెనను ప్రజల వినియోగం కోసం తెరుస్తున్నట్లు అధికారికంగా తెలిపారు.సముద్రంపై నిర్మించిన వంతెన 330 మీటర్ల పొడవు, 10.5 మీటర్ల వెడల్పుతో ఉంది. ఈ వంతెన నిర్మాణంలో ఎలక్ట్రో మాగ్నిటెక్ బేరింగులను ఉపయోగించారు. ఇవి ఈ బ్రిడ్జి మరింత బలంగా, సురక్షితంగా ఉండేలా చేస్తాయి. ఈ బ్రిడ్జి సముద్రం పైన ఉండటం వల్ల, గాలిలో ఉండే ఉప్పు కణాల ప్రభావం వంతెన నిర్మాణ సామగ్రిపై పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అందుకే, విదేశాల నుంచి తెప్పించిన ప్రత్యేకమైన పెయింట్లను ఇనుముకు వేశారు. రాత్రి వేళల్లో వాహనాలు, ప్రజలు సులభంగా ప్రయాణించడానికి వీలుగా వంతెనపై 15 విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో చీకటి పడినా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.అంతేకాకుండా, ప్రజలు నడుచుకుంటూ వెళ్లడానికి వీలుగా ప్రత్యేకంగా ఫుట్‌పాత్‌ను నిర్మించారు. ఈ ఫుట్‌పాత్ కిందనే విద్యుత్ కేబుల్స్ వేయడానికి అవసరమైన ట్రాక్‌లను కూడా సిద్ధం చేశారు. ఈ బ్రిడ్జి పై నుంచి ఇండస్ట్రియల్ ఏరియా ప్రజలు ఎస్‌ఆర్ కంపెనీ మీదుగా కాన్వెంట్ వంతెనకు వెళ్లొచ్చు. అయితే వాహనాలు తిరిగి వచ్చేటప్పుడు జ్ఞానాపురం దాటిన అనంతరం రామ్మూర్తిపంతులు పేట మీదుగా డాక్‌యార్డు క్వార్టర్స్ మార్గంలో బ్రిడ్జిపైకి వస్తారు. అక్కడి నుంచి ఇండస్ట్రియల్ ఏరియాకు చేరుకోవచ్చు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో దాదాపు ఆరు కిలోమీటర్ల దూరం కూడా తగ్గనుంది.

# మారనున్న కాకినాడ దిశ

**కాకినాడ, నవంబర్ 14, పెన్ పవర్:**
కాకినాడ జిల్లాలో ఏఎం గ్రీన్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఉప్పాడ సమీపంలో రూ.44 వేల కోట్లతో గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ఇది పర్యావరణ హితంగా, పునరుత్పాదక ఇంధనంతో నడుస్తుంది. ఈ ప్రాజెక్టుతో 3 వేల మందికి ఉపాధి లభించనుంది. ప్రభుత్వం భూమి, విద్యుత్, నీటి సరఫరాలో రాయితీలు మంజూరు చేసింది. పరిశ్రమకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు కొనసాగుతున్నాయి.. ఆయా జిల్లాల వారీగా పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. తాజాగా కాకినాడ జిల్లాలో ఏఎం గ్రీన్ సంస్థకు చెందిన ఏఎంజీ మెటల్ అండ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేయబోతోంది. ఈ కొత్త పరిశ్రమ ఉప్పాడకు సమీపంలో రాబోతోంది. గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమను సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తారు. దీని కోసం రూ.44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇది గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ. అల్యూమినియంను తయారుచేసే ఈ పరిశ్రమ పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండేలా రూపొందిస్తున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూములను కొనుగోలు చేయడానికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం రాయితీలు మంజూరు చేసింది. ఈ విషయమై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిశ్రమ రెండు దశల్లో పూర్తికానుంది.. ఈ పరిశ్రమ ద్వారా 3 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎం గ్రీన్ కంపెనీ,




నెదర్లాండ్స్‌కు చెందిన ఏఎంజీ మెటల్ భాగస్వామ్యంతో, రూ.10,050 కోట్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ అల్యూమినియం తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయనుంది. ఏఎం గ్రీన్ కంపెనీ ఏడాదికి రెండు మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టుకు ఇటీవల రాయితీలు కూడా మంజూరు అయ్యాయి. గ్రీన్ అమ్మోనియా అంటే పర్యావరణానికి హాని చేయని పద్ధతుల్లో తయారుచేసే అమ్మోనియా. ఇక ఏఎంజీ మెటల్, నెదర్లాండ్స్ కంపెనీ భాగస్వామ్యంతో ఏడాదికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు.ఈ పరిశ్రమ పూర్తిగా పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర, పవన విద్యుత్‌తోనే నడుస్తుంది. దీనివల్ల పర్యావరణానికి హాని కలిగే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ పరిశ్రమల ఏర్పాటు కోసం ఏఎం గ్రీన్ కంపెనీ ఇప్పటికే నేమాం వద్ద మూతపడిన స్పెక్ట్రం పవర్ జనరేషన్ కంపెనీకి చెందిన సుమారు 800 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఇప్పుడు అందులోనే ఈ కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టుల విస్తరణకు అదనంగా మరో 250 ఎకరాల భూమి అవసరమని భావించి, దాని కోసం ప్రభుత్వాన్ని కోరింది.గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం 250 ఎకరాల భూమిని మార్కెట్ ధరకు అందిస్తోంది. గ్రీన్ కారిడార్ ద్వారా 2000-2,500 మెగావాట్ల విద్యుత్ కనెక్షన్, రోజుకు 1.75 కోట్ల లీటర్ల నీటిని సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని సంబంధిత శాఖలు సింగిల్ డెస్క్ విధానంలో అనుమతులు మంజూరు చేయాలి. అలాగే ఈ పరిశ్రమకు విద్యుత్ డ్యూటీ, మూలధన పెట్టుబడిపై రాయితీలు ఇవ్వాలి. నీటి సరఫరా ఛార్జీలను తగ్గించాలి. స్టాంపు డ్యూటీ నుంచి మినహాయింపుతో పాటు ఇతర ప్రోత్సాహకాలను కూడా అందించాల్సి ఉంటుంది.

# పాత జిల్లాల్లోనే కలపడం, మండలాల్లో మార్పులపై ఫోకస్

**ఒంగోలు, నవంబర్ 14, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణపై దృష్టి సారించింది. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుంచి వేరు చేసి, తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడానికి కసరత్తు మొదలైంది. మార్కాపురం జిల్లా ఏర్పాటు, కందుకూరును ప్రకాశంలో కలపడం వంటి అంశాలపై కూడా ప్రభుత్వ యంత్రాంగం చురుగ్గా పనిచేస్తోంది. ప్రజల విజ్ఞప్తులకు అనుగుణంగా ఈ మార్పులు దిశగా అడుగులుపడుతున్నాయి. త్వరలోనే దీనిపై పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు, ఆయా నియోజకవర్గాలను మళ్లీ పాత జిల్లాల్లోనే కలపడం, మండలాల్లో మార్పులపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే మంత్రులుతో కమిటీని కూడా ఏర్పాటు చేశారు. తాజాగా ఓ కొత్త జిల్లా ఏర్పాటుతో పాటుగా రెండు నియోజకవర్గాలను మళ్లీ పాత జిల్లాలోకే కలిపే దిశగా అడుగులు పడుతున్నాయి. ఏపీ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చే ప్రక్రియ మొదలైంది. బాపట్ల జిల్లా నుంచి అద్దంకిని వేరు చేసి ప్రకాశంలో కలపడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీసీఎల్ఏ జయలక్ష్మి, కలెక్టర్ వినోద్‌కుమార్‌ను ఆదేశించారు.అమరావతి నుంచి సీసీఎల్ఏ జయలక్ష్మి, కార్యదర్శి వెంకటమురళి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అద్దంకి ప్రాంత సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించి, సమగ్ర నివేదికను రెండు రోజుల్లో పంపాలని బాపట్ల కలెక్టర్‌కు సూచనలు అందాయి. ప్రస్తుతం బాపట్ల జిల్లా సరిహద్దులు, అద్దంకిని వేరు చేసే అంశంపై సాధ్యాసాధ్యాలను వివరిస్తూ నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు రెండు రోజుల్లో సమగ్ర నివేదికను బాపట్ల కలెక్టర్ సమర్పించాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో కొత్త జిల్లాల ఏర్పాటు జరిగింది. 2022 ఏప్రిల్ 4న ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాలను.. అలాగే ఉమ్మడి గుంటూరు జిల్లాలోని




వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజవర్గాలను కలిపి బాపట్ల జిల్లాగా ఏర్పాటు చేశారు. బాపట్ల లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న సంతనూతల పాడు నియోజకవర్గాన్ని మాత్రం ప్రకాశం జిల్లాలోనే కొనసాగించారు. అయితే అద్దంకి నియోజకవర్గంలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర జరిగిన సమయంలో ఆ ప్రాంత ప్రజలు తమ సమస్యను చెప్పుకున్నారు. జిల్లా కేంద్రం బాపట్ల తమకు 70 కి.మీ. దూరంలో ఉందని.. అద్దంకి నుంచి బాపట్ల వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. అద్దంకిని మళ్లీ ప్రకాశం జిల్లాలో కలపాలని కోరారు. తమకు ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు దగ్గరగా ఉంటుందన్నారు. అద్దంకి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా ఈ అంశంపై హామీ ఇచ్చారు.. ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి.మరోవైపు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు సంబంధించి ప్రకాశం కలెక్టర్ రాజాబాబుకు.. అలాగే కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేందుకు అవసరమైన నివేదికను ఇవ్వాలని నెల్లూరు, బాపట్ల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, జేసీలు, ఇతర ముఖ్య రెవెన్యూ అధికారులతో సీసీఎల్ఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు అంశంపై కూడా కూటమి హామీ ఇచ్చింది. ఈ మేరకు ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. అలాగే కందుకూరును కూడా ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని.. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లాకు వచ్చిన ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ను స్థానిక ప్రజలు కోరారు. అందుకే కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే కసరత్తు జరుగుతోంది.మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయానికి వస్తే.. మార్కాపురంతో పాటుగా గిద్దలూరు, కనిగిరి, దర్శి, యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపి కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉంది. ఈ మేరకు కొత్త జిల్లాకు సంబంధించి.. ప్రభుత్వ భూములు, అటవీశాఖ భూములు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీ, భూపరమైన హద్దులను తెలిపే నివేదికలను పంపాలని ఆదేశించారట. కలెక్టర్లను రెండు, మూడు రోజుల్లోనే నివేదికలు ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించారట. మొత్తం మీద ఉమ్మడి ప్రకాశం జిల్లాకు సంబంధించి మార్పులపై కసరత్తు జరుగుతోంది.

# ఆల్ రౌండ్ షో తో అదరగొట్టిన టీమిండియా..
# సౌతాఫ్రికాపై తొలి రోజే పట్టు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా తొలి రోజు పూర్తి ఆధిపత్యం చూపించింది. శుక్రవారం (నవంబర్ 14) జరిగిన తొలి రోజు ఆటలో బౌలింగ్ లో అదరగొట్టి సఫారీలను తక్కువ స్కోర్ కే ఆలౌట్ చేసిన టీమిండియా.. బ్యాటింగ్ లో నిలకడగా ఆడుతోంది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. క్రీజ్ లో రాహుల్ (13), వాషింగ్ టన్ సుందర్ (6) ఉన్నారు. ప్రస్తుతం గిల్ సేన తొలి ఇన్నింగ్స్ లో 122 పరుగులు వెనకబడి ఉంది. వెలుతురు మందగించడంతో మరో 15 ఓవర్లు మిగిలి ఉండగానే తొలి రోజు ఆటను నిలిపివేశారు. సౌతాఫ్రికాను 159 పరుగులకే ఆలౌట్ చేసి బ్యాటింగ్ కు దిగిన ఇండియా ఆచితూచి ఇన్నింగ్స్ ఆరంభించింది. సఫారీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగులు చేయడానికి ఓపెనర్లు రాహుల్, జైశ్వాల్ ఇబ్బందిపడ్డారు. ఇద్దరూ కూడా పూర్తిగా డిఫెన్స్ కే పరిమితమయ్యారు. భారత ఓపెనర్లను ఒత్తిడిలో పడేసిన సౌతాఫ్రికా.. జైశ్వాల్ వికెట్ రాబట్టుకుంది. మార్కో జాన్సెన్ బంతిని కట్ చేయబోయి జైశ్వాల్ క్లీన్ బౌల్డయ్యాడు. దీంతో 18 పరుగుల వద్ద ఇండియా తొలి వికెట్ కోల్పోయింది. మూడో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన సుందర్ తో కలిసి రాహుల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ రోజు ముగించారు.

**159 పరుగులకే సౌతాఫ్రికా ఆలౌట్:**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా స్వల్ప స్కోర్ కే పరిమితమైంది. జస్ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్ లో సౌతాఫ్రికా కేవలం 159 పరుగులకే ఆలౌటైంది. 31 పరుగులు చేసిన మార్క్రామ్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. సఫారీ ఆటగాళ్లలో ఒక్కరు కూడా హాఫ్ సెంచరీ చేయకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. టీమిండియా బౌలర్లలో బుమ్రా ఐదు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. అక్షర్ పటేల్ కు ఒక వికెట్ దక్కింది. సఫారీ ఓపెనర్లు ఐడెన్ మార్క్రామ్ (31), ర్యాన్ రికెల్టన్ (23) తొలి వికెట్ కు మంచి ఆరంభం ఇచ్చారు. బుమ్రా విజృంభించడంతో మూడు వికెట్ల నష్టానికి 105 పరుగులతో తొలి సెషన్ ముగించింది. లంచ్ తర్వాత రెండో సెషన్ ప్రారంభించిన సౌతాఫ్రికా పూర్తిగా విఫలమైంది. ఈ సెషన్ లో ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ప్రారంభంలోనే వికెట్లు కోల్పోవడంతో 120 పరుగుల వద్ద సఫారీలు సగం జట్టును కోల్పోయింది. టీ విరామానికి ముందు సిరాజ్ వరుసగా రెండు వికెట్లు తీయడంతో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులతో సౌతాఫ్రికా టీ విరామానికి వెళ్ళింది. 8 వికెట్ల నష్టానికి 154 పరుగులతో చివరి సెషన్ ప్రారంభించిన సౌతాఫ్రికా.. చివరి రెండు వికెట్లను 5 పరుగుల వ్యవధిలో కోల్పోయింది.

# బీసీసీఐని వారం రోజులు సెలవులు కోరిన కుల్దీప్.. సౌతాఫ్రికాతో రెండో టెస్టుకు దూరం




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సౌతాఫ్రికాతో రెండో టెస్టుకు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. నవంబర్ నెలాఖరులో ఈ మిస్టరీ స్పిన్నర్ వివాహం కావడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో తన చిన్ననాటి స్నేహితురాలితో నిశ్చితార్థం చేసుకున్న కుల్దీప్.. ఈ నెలాఖరులో పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్టు సమాచారం. రిపోర్ట్స్ ప్రకారం కుల్దీప్ యాదవ్ తనను భారత జట్టులో నుంచి రిలీజ్ చేయాలని బీసీసీఐని కోరినట్టు వార్తలు వస్తున్నాయి. నవంబర్ చివరి వారంలో తనకు ఒక వారం పాటు సెలవులు కావాలని రిక్వెస్ట్ చేసాడట. నవంబర్ చివరి వారంలో టీమిండియా సౌతాఫ్రికాతో రెండో టెస్టుతో పాటు ఒక వన్డే ఆడుతుంది. ఈ రెండు మ్యాచ్ లకు కుల్దీప్ దూరమయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నవంబర్ 22 నుంచి గౌహతిలో సౌతాఫ్రికాతో రెండో టెస్ట్.. నవంబర్ 30న రాంచీలో తొలి వన్డే ప్రారంభమవుతుంది. కుల్దీప్ రిక్వెస్ట్ పై జట్టు యాజమాన్యం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. అతని సేవలు జట్టుకు ఎప్పుడు, ఎలా అవసరమో ఆలోచించి సెలవులు మంజూరు చేయబడతాయనే టాక్ ఉంది. “కుల్దీప్ వివాహం నవంబర్ చివరి వారంలో జరగనుంది. అతనికి ఖచ్చితమైన సెలవుల సంఖ్యను మంజూరు చేసే ముందు అతని సేవలు ఎప్పుడు అవసరమో జట్టు యాజమాన్యం అంచనా వేస్తుంది”. అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి

ఇటీవలే ఆస్ట్రేలియాతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా చివరి రెండు మ్యాచ్ లకు కుల్దీప్ యాదవ్ జట్టుకు దూరమయ్యాడు. సౌతాఫ్రికాతో జరగనున్న టెస్ట్ సిరీస్ కోసం ఇండియా టీ20 జట్టు నుంచి రిలీజ్ చేశారు. ఇండియా ఎ, సౌతాఫ్రికా ఎ జట్ల మధ్య జరగబోయే రెండో అనధికారిక టెస్ట్ లో కుల్దీప్ ఆడిన కుల్దీప్.. శుక్రవారం (నవంబర్ 14) సౌతాఫ్రికాతో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో రెండు వికెట్లు తీసి సత్తా చాటాడు. ఇటీవలే వెస్టిండీస్ తో జరిగిన రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో ఈ చైనా మన్ స్పిన్నర్ 12 వికెట్లు తీసి అద్భుతంగా రాణించాడు. ఒకవేళ కుల్దీప్ ని రిలీజ్ చేస్తే అతని స్థానంలో ఎవరిని ఎంపిక చేస్తారో చూడాలి.

# బుమ్రా దెబ్బకు సఫారీలు విలవిల.. 159 పరుగులకే ఆలౌట్



- తొలి టెస్టులో చెలరేగిన పేసర్ జస్ప్రీత్ బుమ్రా
- కేవలం 27 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టిన భారత స్టార్
- తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకే దక్షిణాఫ్రికా ఆలౌట్
- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సఫారీలకు ఎదురుదెబ్బ
- ఒక దశలో 57/0.. ఆ తర్వాత 102 పరుగులకే 10 వికెట్లు
- సిరాజ్, కుల్దీప్ యాదవ్‌లకు చెరో రెండు వికెట్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టు మొదటి రోజే టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. భారత పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా నిప్పులు చెరిగే బంతులతో చెలరేగడంతో సఫారీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 159 పరుగులకే కుప్పకూలింది. కోల్ కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో బుమ్రా 27 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించాడు.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు రియాన్ రికెల్టన్ (23), ఐడెన్ మార్క్రమ్ (31) శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 57 పరుగులు జోడించి పటిష్ట స్థితిలో నిలిపారు. అయితే బుమ్రా.. సఫారీల ఆశలను ఆవిరి చేశాడు. ఒకే స్పెల్‌లో ఇద్దరు ఓపెనర్లను పెవిలియన్ చేర్చడంతో దక్షిణాఫ్రికా పతనం మొదలైంది.ఆ తర్వాత మిగతా బౌలర్లు కూడా రాణించడంతో దక్షిణాఫ్రికా కోలుకోలేకపోయింది. మహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ చెరో రెండు వికెట్లు తీయగా, అక్షర్ పటేల్‌కు ఒక వికెట్ దక్కింది. సఫారీ మిడిలార్డర్ బ్యాటర్లు భారత బౌలర్ల ధాటికి క్రీజులో నిలవలేకపోయారు.టీ విరామం తర్వాత బుమ్రా మరింత విజృంభించి టెయిలెండర్ల పనిపట్టాడు. తన అద్భుతమైన బౌలింగ్‌తో టెస్టుల్లో 16వ సారి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. టాస్ గెలిచిన ప్రయోజనాన్ని దక్షిణాఫ్రికా సద్వినియోగం చేసుకోలేకపోగా, తొలి రోజే మ్యాచ్‌పై భారత్ పట్టు బిగించింది.

# మహేష్ లుక్ ముందే రానుందా?



శ్వేతా తివారీ చిక్ మెరూన్ డ్రెస్‌లో తల తిప్పింది





జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఎప్పుడూ షోస్టాపర్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు.. ఇప్పుడు దర్శక ధీరుడు రాజమౌళితో వర్క్ చేస్తున్న విషయం తెలిసిందే. పాన్ వరల్డ్ రేంజ్ లో భారీ బడ్జెట్ తో పెద్ద ఎత్తున రూపొందుతున్న ఆ మూవీని గ్లోబ్ ట్రాటర్ అంటూ మేకర్స్ ప్రమోట్ చేస్తుండగా.. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొన్నాయి. అది కూడా హై రేంజ్ లో ఉన్నాయని చెప్పాలి.ముఖ్యంగా గ్లోబ్ ట్రాటర్ నుంచి వచ్చే ప్రతి చిన్న అప్డేట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రీసెంట్ గా మాలీవుడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తోపాటు స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా లుక్స్ ను రిలీజ్ చేయగా.. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. అనేక మంది సినీ ప్రియుల దృష్టిని కూడా ఆకర్షించాయి.అయితే ఇప్పుడు అందరి ఫోకస్ మహేష్ బాబు లుక్ పైనే ఉంది. ఎందుకంటే కొన్ని నెలల క్రితం రాజమౌళి రిలీజ్ చేసిన ప్రీ లుక్ పోస్టర్ మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో ఆయన అవతార్.. ఎలా ఉండబోతుందోనన్న ఉత్సుకత ఇప్పుడు ప్రతి ఒక్క ఫ్యాన్ తోపాటు సినీ ప్రియుల్లో కనిపిస్తుంది. ఎంతో ఈగర్ గా అంతా వెయిట్ చేస్తున్నారు.ముఖ్యంగా మహేష్ బాబు లుక్ ఎలా ఉంటుందోనని.. ఆయన పాత్ర పేరు ఏమై ఉంటుందోనని సోషల్ మీడియాలో తెగ డిస్కస్ చేసుకుంటున్నారు. అయితే మహేష్ లుక్.. శుక్రవారం విడుదల అయ్యే అవకాశం ఉందని ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అంటే ఈవెంట్ కు ఒక ముందు రోజు గానే రిలీజ్ చేయనున్నారని సమాచారం.నిజానికి.. నవంబర్ 15వ తేదీన హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్ జరగనుంది. అందుకు ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతుండగా.. ఈవెంట్ లో టైటిల్ ను రివీల్ చేస్తారని సమాచారం. ఆ సమయంలో మహేష్ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేస్తారని వార్తలు రాగా.. ఇప్పుడు ముందు రోజే విడుదలఅవ్వనుందని తెలుస్తోంది.ఏదేమైనా, రాజమౌళి- మహేష్ బాబు కాంబినేషన్ లో వస్తున్న ప్రాజెక్ట్ నుంచి సూపర్ స్టార్ లుక్ కోసం ఆయన ఫ్యాన్స్ ఆతృతగా కౌంట్ డౌన్ కూడా మొదలుపెట్టేశారు. ఇప్పటికే జక్కన్న పక్కా ప్లాన్ తో సిద్ధమైనట్లు తెలుస్తోంది. రాజమౌళి ఎప్పుడూ తన సినిమాల విషయంలో అద్భుతమైన ప్రెజెంటేషన్ ఇస్తారు. కాబట్టి మహేష్ బాబు లుక్ కూడా ప్రత్యేకంగా ఉంటుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. మరి చూడాలి ఏం జరుగుతుందో.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com